నవతెలంగాణ
మహబూబ్‌నగర్

1 శనివారం 15 జూలై 2023



'బ్రెయిన్ బెంచ్ ప్రవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి'

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో షా షా గుట్ట దగ్గర ఉన్న బ్రెయిన్ బెంచ్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ అనసూయకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ,పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శులు ప్రశాంత్, రాజు, మారుతి మాట్లాడుతూ పాఠశాలల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విద్యార్థి, వారు యొక్క తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకున్నారని ఆరోపించారు. తరగతి గదిలో ఫర్నిచర్,నాలుగు అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్‌లో నడుపుతున్నారని క్వాలిటీలేని టీచర్లతో విద్య బోధిస్తున్నారన్నారు. అదేవిధంగా క్రీడా మైదానం లేకుండా నడుపుతున్నారని మండి పడ్డారు. పాఠశాలల్లోనే న్యాయ వ్యవస్థనుతో అడ్వకేట్ కార్యాలయం నడుపుతున్నారని తక్షణమే ఈ సమస్యలపై చర్యలు తీసుకోని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు కోరారు.

పఠనోత్సవంలోవిద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- పెంట్ల వెల్లి



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో శుక్రవారం పఠనోత్సవ వారో త్సవాలలో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు ప్రధా నోపా ధ్యాయులు బలరామకృష్ణారావ్ విద్యార్థు లకు బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు మంచిగ చదువుకోని ఉన్నత స్థాయి కి ఎదగాలని విద్యను అభ్యసించి అని అన్ని రంగాల్లో రాణిం చాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నాళ్లీ వెట్టిచాకిరీ..

- పర్మినెంట్ లేదు.. జీతాల పెంపూ లేదు
- మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్
- జీఓ నెం.60 అమలుకు గ్రామ పంచాయతీ కార్మికుల ఆందోళన
- సమ్మె చేస్తున్నా స్పందించని సర్కార్
- కొత్త వారిని పెట్టుకుంటామని బెదిరింపులు

ఏండ్లకేండ్లు గడుస్తున్నా పర్మినెంట్ లేదు.. చేసే పనికి భద్రత లేదు.. కష్టానికి తగిన ఫలితమూ చేతికందడం లేదు.. పైగా మల్టీపర్పస్ విధానం తీసుకొచ్చి గ్రామ పంచాయతీల్లో అన్ని రకాల పనులూ చేయిస్తున్నారు.. జీతాలు పెంచకపోగా.. కొత్తగా విధుల్లోకి తీసుకునే కార్మికులకు పాత కార్మికుల వేతనాల్లో నుంచే పంచి ఇస్తున్నారు.. ఇదేం తిరకాసు.. ఇలాగైతే ఎలా బతకాలి.. కుటుంబాలు గట్టెక్కేదెలా.. అంటూ గ్రామ పంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.. తమతో వెట్టిచాకిరీ చేయిస్తున్న ప్రభుత్వం జీఓ నెం.60 అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు సంబంధించి కుటుంబాలకు రూ.10లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టారు. వారికి సీఐటీయూతోపాటు పలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి.



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మికులు విధులను బహిష్కరించడంతో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. అయినా సర్కార్ స్పందించడం లేదు. గ్రామాల్లో చెత్త పేరుకుపోయింది.అయినా సమస్యను పరిష్కరించే ఆలోచన చేయకుండా బెదిరింపులకు దిగుతూ.. వారిని తొలగించి కొత్త వారిని తీసుకోవాలని అధికారులు గ్రామ పంచాయతీలను ఆదేశిస్తున్నారు. కొత్త వారిని పనిలో పెట్టుకుని పోలీసుల ఆధ్వర్యంలో చెత్తను తొలగించే ఏర్పాట్లు చేస్తున్నారు. గొడవలు చెలరేగడంతో వెనక్కు తగ్గారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 250 గ్రామ పంచాయతీల పరిధిలో 1170 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో స్వీపర్లుగా, పంప్ ఆపరేటర్లుగా, ఎలక్ట్రీషియన్లుగా, డ్రైవర్లుగా, కారోబార్లుగా, బిల్ కలెక్టర్లుగా పనిచేస్తున్నారు. వీరంతా పేద, బలహీన వర్గాలకు చెందిన వారే. గ్రామాల్లో చెత్తాచెదారం, మానవులు, జంతువుల మలం, కుళ్లిపోయిన శవాల తొలగింపు, మురుగు కాల్వలను శుభ్రం చేస్తూ నిత్యం మలినాల మధ్య పని చేస్తున్నారు. ఇన్ని పనులు చేస్తున్నా వేతనాల పెంపులేదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

స్వచ్ఛభారత్ పేర బీజేపి పోజులు..

స్వచ్ఛ భారత్ పేరుతో బీజేపి ప్రభుత్వం అట్టహాసంగా కార్యక్రమాలు ప్రారంభిస్తూ పోజులిస్తూ వాటి యాడ్స్ కొరకు వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేస్తుందని కార్మిక సంఘాల నాయ కులు ఆరోపిస్తున్నారు. బీజేపి రెండోసారి అధి కారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాద బీమా రూ.10లక్షలు ఇవ్వాలి



ప్రమాదం జరిగి మరణించిన కార్మి కునికి సంబంధించి కుటుం బానికి ప్రభు త్వం రూ.10లక్షలు చెల్లించాలి. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియ మించాలి. దహన సంస్కారాలకు రూ.30వేలు అందజేయాలి.

రాఘవేంద్ర, కార్మిక సంఘం మండల అధ్యక్షులు, గద్వాల

జీఓ నెం.60 అమలు చేయాలి



జీఓ నెం.60 ప్రకారం ప్రభుత్వం కార్మికులకు రూ.19,600 వేతనాన్ని ఇవ్వాలి. జీఓ నెం.51ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి.

రవి, డ్రైవర్, జిల్లెడుబండ

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. గ్రామ పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు వర్తింపజేయాలి. 8గంటల పని దినాలు అమలు చేయాలి. వయోభారంతో తొలగించిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలి.

వెంకటస్వామి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి, జోగులాంబ గద్వాల

కార్మికులను పర్మినెంట్ చేయాలి



గ్రామ పంచాయతీల్లో వెట్టిచాకిరీ చేస్తున్న కార్మికులకు విముక్తి కలిగించాలి. ప్రతి కార్మికున్నీ పర్మినెంట్ చేయాలి. కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు అందజేయాలి.

శివమ్మ, స్వీపర్, కాకులారం

ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

మహబూబ్ నగర్ : ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులందరికీ అవగాహన కలిగించాలని జిల్లా పరిషత్ చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన రెండవ స్థాయి సంఘం (గ్రామీణ అభివృద్ధి) సమావేశంలో కోయిలకొండ జెడ్పిటిసి విజయ భాస్కర్ రెడ్డి తో కలిసి సమీక్షించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికులకు కల్పించిన 5 లక్షల బీమా. నూలుపై సబ్సిడీ ఇతర లోన్లపై. అవగాహన కల్పించాలని చేనేత, జౌళి శాఖ అధికారులను కోరారు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము ద్వారా యువతకు పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. ఈజీఎస్ ద్వారా అడిగినవారికి అడిగినవారికి ఉపాధి పనులు కల్పిం చా లన్నారు. గిరి వికాసంలో వేయించిన బోర్లకు విద్యుత్తు కనెక్షన్లతోపాటు ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

'రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి'

మహబూబ్ నగర్ : మహిళలు ప్రభుత్వమిచ్చే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్ రూరల్ మండలం జడ్పిటిసి వెంకటేశ్వరి అన్నారు. శుక్రవారం జెడ్పి సీఈఓ ఛాంబర్ లో 5వ స్థాయి సంఘం సమావేశం(స్త్రీ శిశు సంక్షేమం) సమావేశంలో హన్వాడ ప్రాదేశిక సభ్యులు విజయనిర్మల తో కలిసి సమీక్షించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాలకు ప్రభుత్వం ఇచ్చే బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు మహిళ సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని బ్యాంకు లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జీవిత బండిని లాగుతున్న స్వీపర్లు

మహబూబ్‌నగర్ : రూ. 1623 వేతనంతో స్కూల్ స్వీపర్ల బతుకు తెరువు.. పిల్లల చదువులు చదివించలేక పేదరికంతో బండి లాగుతున్నారని పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం స్కూల్ స్వీపర్లు చేస్తున్న సమ్మెకు. మద్దతుగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ వీర బ్రహ్మాచారి ప్రసంగించారు. స్కూల్ స్వీపర్లకు 1623, 4000 రూపాయలు తో ఎట్లా బతకాలి పిల్లల చదువులు ఎట్లా చదివిస్తారని వారు ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కొంతైనా సిగ్గు శరం ఉందా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు స్కూలు స్వీపర్లు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్కూల్లో ఉండి రోజు యాభై రూపాయలతో జీవనం గడవాలంటే ఎలా సాధ్యమో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఆయన నిలదీశారు ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేల జీతాలు లక్షల కొద్ది తీసుకుంటూ స్వీపర్లకి 1623 రూపాయల అని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్కూలు స్వీపర్ల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే స్కూల్ సీపర్లతో పాటు మేము కూడా ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొంటామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పి విజయకుమార్ స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి ఘటన, జిల్లా ఉపాధ్యక్షులు చెంద్రాయుడు, జిల్లా కార్యదర్శి బాల నాగయ్య ,జయమ్మ, అలివేలు ,సుశీల ,చిన్నమ్మ వెంకటయ్య ఆంజనేయులు, బుగ్గమ్మ ,మన్నెమ్మ,రామేశ్వరమ్మ ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఎమ్మెల్యే చీరల పంపిణీ



బాలానగర్ : బాలానగర్ ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ ఏ. నరసింహులు జన్మదిన సందర్భంగా శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్,జడ్పీటీసీ కాత్రావత్ మోహన్ నాయక్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి ,నరహరి తదతరులు నరసింహులుకు శుభాకాంక్షలు తెలిపారు.

'గిరిజన జీపీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం'

మిడ్జిల్ : గిరిజన గ్రామపంచాయతీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా కేటాయించి గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీపీ బరిగల సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దగుండ్ల తాండాలో 20 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం సర్పంచ్ మంజుల భాస్కర్ నాయక్ తో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాండు యాదవ్,మాజీ మార్కెట్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, చైర్మన్ శ్రీనువాస్ రెడ్డి ఉప సర్పంచ్ తిరుపతి నాయక్, లక్ష్మణ్ పవర్,నాయకులు శంకర్ నాయక్, వశ్యా నాయక్, రెడ్యానాయక్,చందునాయక్, దిప్లానాయక్, లక్ష్మణ్ నాయక్, కృష్ణ నాయక్,శంకర్ ,అరుణ్ నాయక్ ,బద్రునాయక్ ,శ్రీను, రామ్ దాస్ నాయక్ ,వశ్యా నాయక్ ,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ విధానం అప్రజాస్వామికం...

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

మహబూబ్ నగర్ : నూతన పెన్షన్ విధానం అప్రాజా స్వామి కమని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ వ్యతిరేక విధానాల వల్లనే నూతన పెన్షన్ తీసుకు వచ్చారని జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓ పి ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం మందిరంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన పి.ఎఫ్.ఆర్.డి.ఏ చట్టం వల్ల పెన్షన్ నిధులను ప్రైవేట్ పరం చేయడం ఆ చట్టంలో రాష్ట్ర ప్రభుత్వాలు చేరడం వల్ల ఉద్యోగస్తులు 30 సంవత్సరాలు పని చేసిన తరువాత వృధాప్యంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇటువంటి చట్టాన్ని రద్దు చేయాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర సదస్సును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తో ఏర్పడిన జాయింట్ ఫోరమ్ ఫర్ రిస్టోరేషన్ అఫ్ ఓపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో మరియు దేశ స్థాయిలో పోరాటం నిర్వహిస్తామని అందులో భాగంగా జులై 23 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో సదస్సు నిర్వహిస్తామని ఈ సదస్సుకు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్, డి టిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదిత్య, వెంకటేష్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమూద్, నవీన్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు జానకిరామయ్య, ఇన్సూరెన్స్ ఎం ప్లాయిస్ యూనియన్ నాయ కులు రాజేశ్వర్, బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ అఫ్ ఇండియా నాయకులు అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు బాలస్వామి పాల్గొన్నారు

IN THE COURT OF THE M.A.C.T. CUM IV ADDL.DIST.JUDGE AT MAHABUBNAGAR
O.P.No. 70 of 2020

Between:
Narsamma & others ....Petitioners
And
Abdul Hakeem and others ......Respondents

TO,
Abdul Hakeem,S/o.Abdul Salam,aged 58 years,occ; Driver of Lorry bearing No.AP-21-X-0657,R/o.H.No.22-44,Gunj Area,Badepally,Presently residing besides Gundappa School,Badepally village of Jadcherla mandal, Mahabubnagar District. ...Respondent No.1

Take notice of the fact that in the above O.P.filed for compensation U/s.166 M.V.Act,1988 against you and two others and it is posted on 04-08-2023 for your appearance,in person or through an Advocate,in case you failed to appear before this Hon'ble court on 04-08-2023 at 10;30 A.M. the case will be decided as expate against you.

//By order of the court//
B.HANMANTHU
B.A.L.L.B.,
ADVOCATE,
H.No.1-7-57/3/A/2,
Near Old Bus Stand,
Monappagutta,
Mahabubnagar.
Cell:9701261226



ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని మహమ్మదాబాద్,గాదిర్యాల్, జూలపల్లి, నంచర్ల గ్రామాలలో శుక్రవారం సాంప్రదాయ పద్ధతిలో పోచమ్మ బోనాలతో ఊరేగింపుతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు, యువకులు, చిన్నారులు, సంఖ్యలో పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : మన సాంస్కృతి సంప్రదాయాలకు అధికంగా బోనాల పండుగ నిలుస్తుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీజీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సాంప్రదాయాలకు ప్రతీకంగా రేణుక ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవారికి బోనాల పండుగ నిలుస్తుంది అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డిని శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్సి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, రైతుసమన్వయ కమిటీ మండల అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, వేణు గౌడ్, దానకరి సురేష్, పెంటయ్య, ఎస్ వెంకటయ్య దశరథ్ పాల్గొన్నారు.

వైభవంగా బర్హానే బాదేషా దర్గా ఉత్సవాలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం ఎర్రకుంట సమీపంలోని బాదేషా బౌలిలోగల హజ్రత్ బర్హానే బాదేషా రహమతుల్లా అలై దర్గా 253వ ఉర్సె షరీఫ్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ప్రధానఘట్టమైన గంధోత్సవ (సందల్ షరీఫ్) వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక వీరన్నపేటలోగల మక్కా మజీద్ సమీపం నుంచి గంధోత్సవ ఊరేగింపు ప్రారంభమై మదీనా మజీద్, క్లాక్ టవర్, పాన్ చౌరస్తా మీదుగా నారే తగ్బీర్ నినాదాలతో దర్గా వరకు నిర్వహించారు. అనంతరం దర్గాలో పూలు. చాదర్లు సమర్పించి ప్రత్యేక ఫాతేహా ప్రార్ధనలు చేశారు. రాత్రి 10 గంటలకు ఖవ్వాలి (భక్తిగీతాలు) కార్యక్రమం నిర్వహించారు. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా నేడు చిరాగా (దీపారాధన) తోపాటు ముషాయిరా (ఆలిండియా కవి సమ్మేళనం) కార్యక్రమం ఉంటుందని ముతవల్లీ డాక్టర్ గయాజ్ పాషా ఖాద్రీ హకం షర్పీ తెలిపారు. 16న ఉదయం 9 గంటలకు పాతేహా-ఖత్మే ఖురాన్ తో దర్గా ఉర్సు వేడుకలు ముగుస్తాయని తెలిపారు. గంధోత్సవ వేడుకల్లో సయ్యద్ చందా హుసేని, వారిస్ పాషా ఖాద్రీ, జహంగీర్ పాషా ఖాద్రీ, బుర్హాన్ షర్పీ, యూసుఫ్, నసీర్, కలీం, ఇబ్రాహీం, సైఫ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం నీటిమునక భూములను సాగు చేసుకోడానికి అవకాశం కల్పించాలి: సీపీఐ



అలంపూర్ : అలంపూర్ మండల పరిధిలోని నీటిమునక గ్రామమైన కూడవల్లి శివారు పరిధిలోని శ్రీశైల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నీటిమునకు భూములను పేద రైతులు ఉచితంగా సాగు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం అలంపూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా ప్రధాన కార్యదర్శి జి. పెద్దబాబు మాట్లాడుతూ కూడవెల్లి గ్రామంలోని నీటిమునక భూములను గ్రామానికి చెందిన ఓ రిటైర్డ్ అధికారి తోపాటు మరి కొంతమంది వ్యక్తులు గ్రామంలోని భూములను ఆక్రమించుకొని, కౌలుకు వేస్తూ కౌలు ద్వారా వచ్చిన రూపాయలను పంపకాలు చేసుకుంటూ సోమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. వీరిపై చర్యలు తీసుకొని, శ్రీశైల నీటిమునకు భూములను పేదలు ఉచితంగా సాగు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని తాసిల్దార్ సుభాష్ నాయుడుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, రాజు, దర్గా స్వామి, లోకన్నా శేసమ్మ, శాలమ్మా, బిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

'జీతాలు పెంచే వరకూ సమ్మె కొనసాగిస్తాం'



మహబూబ్ నగర్‌లో..



హన్వాడలో..

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచే వరకు సమ్మె కొనసాగుతుందని కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ నల్లవల్లి కురుమూర్తి అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు భూత్పూరు, మూసాపేట్ , అడ్డాకుల, దేవరకద్ర సమ్మె శిబిరాలను జిల్లా జేఏసీ చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వేతనాలు పెంచే వరకు డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు కురుమూర్తి సందర్శించి ప్రసంగిస్తూ ప్రభుత్వం ఇచ్చిన పిఆర్సి జీవో 60 ప్రకారం శానిటేషన్ సిబ్బందికి 15,600 ఇవ్వాలని, కారోబార్లకు బిల్ కలెక్టర్లకు 19500 ఇవ్వాలని, జీతాలు పెంచే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ,ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్ల పరిష్కారం అయ్యేవరకు సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. 21న కలెక్టరేట్లను ముట్టడిస్తామని, బిగ్గాటన అర్ధనగ్న ప్రదర్శనలు, చెవిలో పువ్వులు, అంబేద్కర్ కు వినతి పత్రాలు ,ప్రజాప్రతిలకు వినతి పత్రాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని జేఏసీ చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు శుక్రవారం బూత్పూరు మూసాపేట్ అడ్డాకుల దేవరకద్ర సమ్మె శిబిరాల్లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిఎస్పి నాయకులు కూడా సమ్మెకు మద్దతు తెలిపారని సమ్మెను సంపూర్ణంగా జయప్రదం చేయాలని వారు మద్దతుగా ప్రసంగించారని ఆయన తెలిపారు. ఇందులో అడ్డాకులలో వెంకటేష్ ,రావి సాగర్ ,రాములు మూసాపేటలో నాగయ్య హనుమంతు మధు వెంకట్ రాములు బూత్పూర్ లో నారాయణ మైబు వెంకటేష్ మైసమ్మ దేవరకద్రలో ఆంజనేయులు రాములు రమేష్ రవి పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హైద్రాబాద్ జిల్లా కార్యదర్శి పద్మ డిమాండ్ చేశారు. శుక్రవారం భూత్పూర్ మండల కేంద్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ సమ్మె శిబిరాన్ని ఆమె సందర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి, భూత్పూర్ మండలం అధ్యక్ష కార్యదర్శులు ఏ. మైబు, జి. నారాయణ కార్మికులు పాల్గొన్నారు.

జడ్చర్ల : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్యయ్య డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమ్మె శుక్రవారం తో 9వ రోజుకు చేరుకుంది. ఇప్పుడు పెరుగుతున్న ధరలతో కార్మికుల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. కార్యక్రమంలో బాగీ కృష్ణయ్య, రాజు, జంగయ్య నరసింహులు, నాగయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో పంచాయతీ కార్మికుల సమ్మె 9వ రోజు కొనసాగుతుంది ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు నాయకులు వెంకటేష్ హాజరై మాట్లాడారు పంచాయతీ కార్మికుల సమ్మె చేయడం వల్ల గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయిందని అన్నారు కార్మిక హక్కుల చట్ట ప్రకారం 26,000 కనీస వేతనం ఇచ్చి పంచాయతీ కార్మికులను ఆదుకోవాలని సూచించారు ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య బాలకృష్ణయ్య మధుసూదన్ రెడ్డి రాములు జనకమ్మ నరసమ్మ తో పాటు పలువురు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

మిడ్జిల్ : గ్రామపంచాయతీలో చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని ప్రభుత్వము వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్, పాలమూరు జిల్లా ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మెకు వారు మద్దతు తెలిపి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల అధ్యక్షులు లాలు, కార్మికుల నాయకులు బాలస్వామి యాదవ్ , సుకమ్మ ,నాగమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య, యాదయ్య, వెంకటమ్మ భాగ్యమ్మ, రావులమ్మ, పాల్గొన్నారు.



జడ్చర్లలో..



మిడ్జిల్‌లో..

జడ్చర్ల ఉర్దూ మీడియం బాలికల పాఠశాలలో అన్నీ సమస్యలే..

- బాలికల పాఠశాలలోమరుగుదోడ్లు లేవు
- తరగతి గదులు కరువు
- 80 లక్షల నిధులు మంజూరు కాగితాలకే పరిమితమా..!
- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



నవ తెలంగాణ జడ్చర్ల

బాదేపల్లి ఉర్దు మీడియం బాలికల పాఠశాలలో కనీసం బాత్ రూమ్ లు, చదువు కునేందుకు తరగతి గదులు కూడా లేవని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని నిమ్మబాయి గడ్డ సమీపంలోని ఉర్దు మీడియం పాఠ శాలను ఆయన సందర్శించిన ఆయన పాఠశాల ప్రధా నోపా ధ్యాయురాలు పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.జడ్చర్ల లో ఉర్దూ మీడియం పాఠశాల అనేక సమస్యలో ఉంది కానీ దాదాపు 80 లక్షల నిధులు మంజూరు అయ్యాయిని కానీ పాఠశాల నిర్మాణానికి ఎవరు ముందుకు రావడం లేదని అన్నారు. పాఠశాలలో బాత్ రూం లేదు, అదేవిధంగా వర్షం కురిస్తే విద్యార్థినిలు పడవ లో ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ఎక్కడ వున్నారో ఎవరికి తెలియదు, జడ్చర్ల అభివృద్ధి నెంబర్ వన్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. అదనపు గదుల నిర్మాణంలో భాగంగా ఉన్న గదుల కూల్చివేశారు కానీ పట్టించుకునే నాథుడే లేడు అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి మానవడు హిమన్షు గత కొన్ని రోజులు క్రితం గచ్చి బౌలి లోని శేరిలింగంపల్లి లో ఓ పాఠశాలలో బాత్ రూం లేదని ముఖ్యమంత్రి మానవడు కళ్ళలో నీళ్ళు తిరిగాయి అని పేర్కొన్నారు. మరి ఓసారి జడ్చర్ల ఉర్దూ మీడియం బాలికల పాఠశాలను కూడా తనిఖీ చేయాలని కోరారు,మన ఊరు మన బడి కార్యక్రమం పేరుకే పరిమితం అయింది! కార్యాచరణ మాత్రం లేదని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మినాజ్ పాల్గొన్నారు.

రైతాంగ ఉద్యమాలు బరపరచాలి : ఏఐకేఎస్


ఆత్మకూరు : అమరచింత మండలం పరిధిలోని కొంకన్వాని వానిపల్లి

గ్రామంలో శుక్రవారం రైతు సంఘం సభ్యత్వం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఏస్ జిల్లా కోశాధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ అమెరికా పర్యటన సందర్భంగా అనేక వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికాతో సుంఖాలు తగ్గించే పద్ధతులను ప్రధానంగా ఆపిల్, బటాని ఇంకా ఎనిమిది వ్యవసాయ ఉత్పత్తులపై సంతకాలు చేయడం జరిగింది. ఇది దేశంలో ఉన్నటువంటి రైతన్నలకు తీవ్ర నష్టం కలిగించే ఒప్పందం దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతన్నకు ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులకు తగిన రైతులకు ఆత్మహత్యలు ఆపాలని ,గిట్టుబాటు ధరలు కల్పించాలని ఇటీ జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మోహన్, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న వారికి ఆన్‌లైన్ పరీక్ష

నవతెలంగాణ -వనపర్తి రూరల్

యుపీఎస్సీ సివిల్స్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకున్న జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఈ నెల 16న ఆన్లైన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.సుబ్బారెడ్డి తెలిపారు. అభ్యర్థులు 16 కన్నా ముందే డౌన్లోడ్ చేసుకోవాలని ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 08546-293022, 99085 60268లను సంప్రదించాలని, అడ్రస్ మొదటి రైల్వే గేట్ దగ్గర గల టీటీఎన్ బిల్డింగ్ నందు గల బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం గద్వాలలో ఆఫీసు వేళలో సంప్రదించాలని వారు తెలిపారు.

నూతన దరఖాస్తులను ఓటరు జాబితాలో చేర్చాలి

• అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి : ఓటరు జాబితాలో నూతనంగా ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితాపై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న యువత ఆన్లైన్ ద్వారా కానీ ఫారం-6 ద్వారా కానీ దరఖాస్తు చేసుకునేందుకు జూలై 15 వరకు చివరి తేదిగా ప్రకటించడం జరిగిందన్నారు. జూలై 15 నాటికి వచ్చిన అన్ని దరఖాస్తులను బూత్ లెవల్ అధికారులు గడప గడపకు తిరిగి పరిశీలన అనంతరం అర్హత కలిగిన దరఖాస్తులను జూలై 27 లోపు పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు, సరైన వెలుతురు, తాగునీరు, మరుగుదొడ్లు, దివ్యంగులకు ర్యాంప్, విద్యుత్ కనెక్షన్, ఫర్నిచర్ ఉండేవిధంగా చూసుకొని అవసరమైన వాటికి మరమ్మతులు చేయించాలని సూచించారు. నూతన ఓటర్ల నమోదుపై యువతకు గ్రామ స్థాయిలో, మున్సిపాలిటీలో ప్రచారం చేయాలని చెప్పారు. ఈ.వీ.యం. ఈ విధంగా పనిచేస్తుందని, వాటి ఖచ్చితత్వమైన పనితనంపై నియోజక వర్గస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ.వి.యం, వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్ల ప్రదర్శన చేయాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ కేంద్రాలను గుర్తించాలని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ మరణించిన ఓటర్లు, డుప్లికేట్ ఓటర్ల తొలగింపు నిమిత్తం వనపర్తి నియోజకవర్గంలో ఇంటింటి సర్వే పూర్తి అయ్యాయని, కొత్త ఓటర్ల నమోదు కొరకు బీ.ఎల్.ఓల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒకే ఇంటి నెంబరుపై 6 అంతకన్నా ఎక్కువ ఓట్లు నమోదు అయిన వాటికి బీ.ఎల్.ఓల ద్వారా ఇంటింటికి తిరిగి సర్వే చేయడం పూర్తి అయిందన్నారు. పొరపాటున డిలీట్ అయిన ఓటర్ల నుండి ఫారం-6 తీసుకోవడం జరుగుతుందన్నారు. జూలై 15 వరకు వచ్చే అన్ని దరఖాస్తులను ఇంటింటి సర్వే



చేయించి జూలై 27లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు ఎనికల ప్రధాన అధికారి లోకేష్ కుమార్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ ఎలక్షన్ సెక్షన్ సుపరిటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని ప్రజా సంఘాల ధర్నా

నవ తెలంగాణ -వనపర్తి

తమకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వనపర్తి పట్టణంలోని 10, 11 వార్డుల ప్రజలు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. నివాసం ఉంటున్న నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని చెప్పారు. వారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు లేవని, పూరి గుడిసెల్లో కిరాయి ఇండ్లలో జీవనం కొనసాగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వనపర్తి పట్టణంలోని 10, 11వ వార్డులు, నాగవరం ప్రజలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కావాలని వ్యక్తిగత దరఖాస్తులు పెట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణంలోని వనపర్తి పట్టణ శివారులో సర్వేనెంబర్ 1167 లో నల్ల చెరువు స్థలం మూడు ఎకరాల 20 గుంటల భూమి ఉందన్నారు. నాగవరం శివారు సర్వేనెంబర్ 116 లో నాలుగెకరాల భూమి ఉందన్నారు. వనపర్తి శివారు సర్వే నెంబరు 974లో గతంలో 360 మందికి ఎర్ర జెండా పోరాటాల ఫలితంగా ఇండ్ల పట్టాలు ఇచ్చారన్నారు. అప్పయ్యపల్లి శివారు సర్వే నెంబరు 143, 145 లో 300 మందికి ఎర్రజెండా పోరాట ఫలితంగా పట్టాలిచ్చారన్నారు. కానీ స్థలాలు చూపలేదని, స్థలాలు చూపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి తహసిల్దార్ రాజేందర్ గౌడ్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తాసిల్దార్ రాజేంద్రగౌడ్ మాట్లాడుతూ నమ్మ చెరువు వనపర్తి శివారులో ఉన్నదని ప్రభుత్వం



నుండి అనుమతి వస్తే స్థలాలు ఇస్తామన్నారు. నాగవరం సర్వేనెంబర్ 116 మేళ చెరువు లో 4ఎకరాల ప్రభుత్వ భూమి ప్రభుత్వం అనుమతి తీసుకొని పేదలకు షాపులకు పోనూ మిగలిన స్థలం ఇండ్ల స్థలాలు ఇస్తామన్నారు. వనపర్తి సర్వేనెంబర్ 974 ముబ్బు గుట్ట సదరం చేసి ఇస్తామన్నారు. అప్పయపల్లి శివారులో 143లో లే అవుట్ వేసి, ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, నాగవరం ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ -వనపర్తి

పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు స్థానిక ఎంఈఓ కార్యాలయం ఎదుట శుక్రవారం ఒకరోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని వారికి మద్దతు తెలిపి ప్రసంగించారు. అక్టోబర్ నుండి నేటి వరకు మధ్యాహ్న భోజనం బిల్లులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం వారికి బిల్లులు చెల్లించకుంటే విద్యార్థులకు భోజనం, గుడ్లు, పండ్లు ఎక్కడి నుంచి తెచ్చి వడ్డిస్తారని ప్రశ్నించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వనపర్తి మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్‌కు అందజేశారు. బిల్లులు చెల్లించి సమస్యలను పరిష్కరించి తమ నాదుకోవాలని వంట కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో లింగమ్మ, లక్ష్మమ్మ, బుచ్చమ్మ, శివమ్మ, ఆశమ్మ బుడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఐద్వాజిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీ

నవతెలంగాణ -వనపర్తి, కొత్తకోట, చిన్నంబావి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మీ డిమాండ్ చేశారు. వనపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మెకు ఆమె శుక్రవారం మద్దతు తెలిపి ప్రసంగించారు. కార్మికులు సమ్మె చేపట్టి తొమ్మిది రోజులు అవుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, గ్రామ పంచాయతీ కార్మికులు రామచంద్రయ్య, రాజు, హనుమంతు, శ్రీను, సతీష్, నారమ్మ ఉనమ్మ శారద పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచి పర్మనెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తకోట మండలం ఎంపీడీవో ఆవరణ ముందు 9వ రోజు సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతి కార్మికులకు పని భద్రత కల్పింస్తూ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి 11వ పీఆర్సీ ప్రకారం 19000 జీతం ఇవ్వాలన్నారు. ఈపీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా గ్రాటి డ్యూటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆదివారాలు పండగ సెలవులు జాతీయ అర్జిత సెలవులు అమలు



చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు బొజ్జన్న, గోపి, కార్మికులు భాస్కరు, బాలన్న, మొగిలి, అన్న, ఉమా, చిన్నమ్మ, వెంకటేష్, శాలి, కురుమూర్తి ,రాములు, మొగులన్న పాల్గొన్నారు.

చిన్నంబావి మండల కేంద్రంలో శనివారం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు మునిస్వామి మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు కొల్లాపూర్ నియోజకవర్గంలో అన్ని మండలాలలో గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలియజేయడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్మికులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బీఎస్పీ నాయకులు ఈ రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి మారాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు దేవని రాజు, మండల ఉపాధ్యక్షుడు భక్కి రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి వెంకటేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



వీపనగండ్ల : గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో 22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని ప్రారంభించి అదేవిధంగా కల్వరాలనుంచి బుసిరెడ్డిపల్లి మీదుగా, జమ్మాపూర్ వరకు ఎస్డీఎఫ్, నిధుల నుంచి రూ.4కోట్ల 50లక్షలతో నూతనంగా నిర్మించే బీటీరోడ్డు నిర్మాణ పనుల కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో అసం పూర్తిగా నిర్మించి వదిలేసిన గ్రంథాల భవన నిర్మాణానికి, సీడీపీ, ఎంపీపీ నిధుల నుంచి పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామంలో హెల్త్ సెంటర్ మంజూరు చేయను న్నట్లు పేర్కొన్నాడు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు, జడ్పిటిసి మాధురి కిరణ్ గౌడ్,తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి ఎంపీడీవో కథలప్ప, సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, గోపాల్ దీన్నే సర్పంచ్ విజయకుమార్ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కల్వరాల బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎండి, సర్దార్ నాయకులు పాల్గొన్నారు

ఇంటి పరిసరాల్లో నీటి పరిశుభ్రత పాటించాలి

వనపర్తి : ప్రతి కుటుంబం తన ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారంతో పాటు మురుగునీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత పాటించాలని జిల్లా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. డెంగ్యూ మాస్ ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఎన్టీఆర్ నగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో జిల్లా వైద్య శాఖ అధికారులు అంగన్వాడీలతో కలిసి శుక్రవారం డ్రైడేపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభంలో నీరు నిలువ ఉండటం వల్ల దోమల అధికసంఖ్యలో వృద్ధి చెంది వివిధ రకాలైన రోగాలను కలుగజేస్తుంటాయన్నారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలధార వ్యాప్తి చెంది డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా మొదలగు జ్వరాల ను అరికట్టేందుకు ప్రజలే స్వయంగా పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమం లో స్థానిక ఎంపీహెచ్ ఈఓ రవిందర్‌గౌడ్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సహాయం

పెబ్బేర్ : మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన కేశపాగ చిన్న బొజ్జన్న వారం రోజుల కిందట రంగాపురం బస్టాండ్ దగ్గర బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి కాలు ఫ్రాక్చర్ అయింది. అతనికి శుక్రవారం పెబ్బేరు సరోజిని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా రంగాపురం ఎస్.కృష్ణారెడ్డి వనపర్తి జిల్లా ఉత్తమ సేవా అవార్డు గ్రహీత పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దింటి వెంకటేష్, ఎస్.చిన్న రాయుడు, కేశపాగ బొజ్జన్న, ఎస్.ఆంజనేయులు, మసీదు కురుమన్న, తదితరులు వెంట ఉన్నారు.

17న సీపీఎంశిక్షణ తరగతులు

వీపనగండ్ల : మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో 17వ తేదీన సోమవారం రోజు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో, పార్టీ సభ్యులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ శిక్షణ తరగతులకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ , సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ తో పాటు ఇతర నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు, మండలంలోని ఆయా గ్రామాల సిపిఎం పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

ఇళ్ల స్థలాలను పరిశీలించిన ఎమ్మార్వో

ఆత్మకూర్ : అమరచింత పట్టణంలోని దుంపాయి కుంటలోని ఇళ్ల స్థలాలను శుక్ర వారం మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..అతి త్వరలోనే సర్వే నిర్వహించి ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి నిజమైన లబ్ధిదారులకు దుంపాయి కుంటలో ఇళ్ల స్థలాలు అందజేస్తామని తెలిపారు. ఇట్టి పరిశీలన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సూచన ప్రకారం నిర్వహించినట్లు టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ ఏస్.ఏ.రాజు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు జింక రవి, తదితరులు పాల్గొన్నారు

క్షేత్రస్థాయిలో నూతన పద్ధతిలో వరి సాగు

నవతెలంగాణ -పెబ్బేరు

వరిసాగులో నూతన పద్ధతి ద్వారా చేసే విధానాన్ని క్షేత్రస్థాయిలో ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయ అధికారి చంద్రమౌళి తెలిపారు. శుక్రవారం వ్యవసాయ శాఖ పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు గ్రామంలో వరి పంటను -నేరుగా విత్తనం వేసే పద్ధతిలో (ట్రాక్టర్ గొరు) -వ్యవసాయ అధికారి చంద్రమౌళి ఆధ్వర్యంలో రైతుల యొక్క పొలంలో వేయించడం జరిగింది. నేరుగా వరి విత్తనం వేసే పద్ధతి ద్వారా రైతుల కూలీల ఖర్చులు తగ్గడంతో పాటు అధిక దిగుబడి పొందవచ్చని అని చంద్రమౌళి చెప్పడం జరిగింది. ఈ పద్ధతిలో విత్తనానికి ఎకరాకు 15కిలో విత్తనం సరిపోతుందని అంతేకాకుండా సమయం వచ్చేసి ఎకరానికి 1.00 గంట వ్యవధి (ట్రాక్టర్ గొరు)విత్తనం వేసుకోవచ్చు అని రైతులకు చెప్పారు. విత్తనం వేసిన తర్వాత 15 నుంచి 20 రోజుల్లో పై పాటుగా కలుపు మందులు వచ్చేసి పెనాక్సులం ం సైలోఫాప్ బ్యూటైల్ లేదా ట్రైఫామోన్ ఎథాక్సీ సల్ఫ్యూరాన్ - 90గ్రా (కౌన్సిల్ యాక్టివ్) లేదా బిస్పైరిబాక్ సోడియం పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్ -



40మి.లీ. పైన తెలిపిన కలుపు మందులు పిచికారి చేసుకుంటే కలుపు పూర్తిగా నివారించుకోవచ్చని ఆయన వివరించారు. వరిలో నేరుగా విత్తనం వేసే పద్ధతి ద్వారా మంచి దిగుబడులు వస్తాయని అంతేకాకుండా త్వరగా పంట కోతకు (10-15రోజులు) వస్తుందని రైతులకు సూచించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉండడం వల్ల రైతు సోదరులందరూ నేరుగా విత్తనం వేసే పద్ధతిలో వేసుకోవాలని, పెంచికలపాడు గ్రామంలో రైతులకు సూచించారు. నేరుగా విత్తనం వేసే పద్ధతిలో వేసుకోవడం వల్ల నాటుకూలీల ఖర్చు తగ్గించవచ్చు అంతేకాకుండా చీడపురుగుల సమస్య చాలా తక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్, గ్రామ సర్పంచ్ గోవింద నాయుడు, రైతులు పాల్గొన్నారు.

బైకును ఢీకొన్న ట్రాక్టర్

పెబ్బేరు : అతివేగం అనార్థాలకు దారితీస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకు తాజాగా పెబ్బేరు మండలం హైదరాబాద్ బైపాస్ దగ్గర జరిగిన ప్రమాదమే కారణం బైకును ట్రాక్టర్ ఢీకొని బైక్‌పై వెళ్తున్న వ్యక్తి కాలు తెగిపడిన సంఘటన గురువారం సాయంత్రం మండల సమీపంలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్సై జగదీశ్ రెడ్డి వివరాల ప్రకారం పెబ్బేరు నుండి రాంపురం ఇసుక రవాణా చేసి వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ రాంపురం చాకలి రాఘవేందర్ అజాగ్రత్త వల్ల బైపాస్ దగ్గర హైదరాబాదు నుండి గద్వాల్ వైపు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ పై వెళ్తున్న గద్వాల ప్రాంతానికి చెందిన బొచ్చు చిన్న(40) బైకును ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అతని ఎడమ కాలు తెగిపడిందని ఎస్ఐ తెలిపారు. అతన్ని హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ



ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు మాజీ మంత్రి డీకే అరుణ కూతురు కారుకు డ్రైవర్‌గా పని చేసినట్లు తెలిసింది. మృతుడికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. ప్రమాదానికి కారణం అజాగ్రత్త అతివేగమేనని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు నుండి మరికల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడింది. గద్వాల డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు (ఏపీ22 జడ్0062) నెంబర్ గల బస్సు ఆత్మకూర్ నుంచి మరికల్ వెళ్తున్న సందర్భంలో శుక్రవారం ఉదయం జిన్నారం దగ్గర స్టీరింగ్ ఫెయిల్ అయి కావడంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొని కొద్ది దూరంలో వెళ్లి ఆగింది, బస్సులు 27మంది ప్రయాణికులు ఉన్నారు. అందరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Gaddam Pedda Dasu S/o Gaddam Ramachandraiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 15-07-2023 నుండి 21-07-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.6-64/1,an extent of 245 sq.yards,RCC roof,plinth area 495 sq.fts.,situated within the limits of Manajipet Village,Ghanapur Mandal ,Wanaparthy Dist,. **bounded by ;**
East: plot of Gaddam Babu Kashi
West: Road
North: Road
South:plot of Balli Buchanna

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Rakasi Ramachandra Reddy S/o Rakasi Narayan Reddy, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 15-07-2023 నుండి 21-07-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot total extent 256 sq. yards,in sy.no.315,as perdharani 315/14, situated within the limits of Tadiparthy (Narsingayapally)shivar of Tadiparthy Village,Gopalpet Mandal,Wanaparthy Dist,. **bounded by ;**
East: 15 ft CC Road
West: Compound of Desi Nagasheshaiah
North:............
South:............

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Md Babu S/o Niranjan, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 15-07-2023 నుండి 21-07-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.29,total extent 150 sq.yards,in Sy.Nos.128/Lu,132/Lu,128/EE,128/A,132/A,128/E,132/AA,128/AA,132/E,128/Loo,138/Loo,128/Ru,132/Ru,128/Roo,132/Roo,128/Vu3,132/Vu3,128/Vu1,132/Vu1,situated within the limits of Rajanagaram Village,Wanaparthy Mandal., & Dist,. **bounded by ;**
East: 25 ft road
West:land of others
North:land of others
South:plot no. 28

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Rathavath AnjaneyuluS/o R.Swami, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 15-07-2023 నుండి 21-07-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.1-39 total extent 242 sq.yards,RCC plinth area 780 sq.fts,. situated within the limits of Oppi thanda village,Rekulapally gram panchayath,Kodair Mandal,Nagarkurnool Dist., **bounded by ;**
East: 4 ft sheri
West:3 ft sheri
North: Road
South:own land of Donor

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు M.Dasharath S/o Manya Nayak, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 15-07-2023 నుండి 21-07-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.19 & southern side additional place,total extent 133.33 sq.yards,in sy.no.77/ AA1,77/AA/1,77/A5, 77/AA1,82/A/3,situated within the limits of Nagavaram Village,Wanaparthy mandal & Dist.,**bounded by :**
East: Plot no.6
West:20 ft road
North: Plot no.18
South: Plot No.6 of others

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Erukali ramuluS/o e.laksmaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 15-07-2023 నుండి 21-07-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.22-277/A/1/A/1/A/1/A/1/A/1/,total extent 150 sq.yards,situated within the limits of Atmakur Village & Mandal,Wanaparthy Dist,. **bounded by ;**
East: open place of Smt.Nallagonda Swarupa
West:open place
North:25 ft road
South:open place of others

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు E.raju S/o Bemaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 15-07-2023 నుండి 21-07-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.231 total extent 133.33 sq.yards,in sy.no.103,situated within the limits of Katavaram Village of Addakal Mandal,Mahabubnagar Dist,. **bounded by ;**
East: 25 ft road
West:plot no. 258
North:plot no. 232
South:plot no. 230

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no : 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Doodesh nayakS/o somla nayak, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 15-07-2023 నుండి 21-07-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

H.No.8-17,in a plot,with plot area 216 Sq.yards,with RCC roof plinth area 325 Sq.feet situated at Chimanguntapally village,Wanaparthy mandal & dist.,**bounded by ;**
East: Road
West: House of Venkat.
North: House of Babu Naik.
South: House of Gopalnaik.

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకుల చేరికలు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు ప్రభుత్వ విప్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో శుక్రవారం నాడు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, తదితర అభివృద్ధి పనులు చూసే పార్టీలోకి వచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ తులసిరాం, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, లోక్యనాయక్, తిరుపతి యాదవ్, గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, జగన్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



నూతన బస్సును ప్రారంభం

నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

పాన్ గల్ మండలం శాగపూర్ గ్రామానికి నూతన బస్సును ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. కొల్లాపూర్ నుండి సింగోటం గ్రామం వరకు ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే కొల్లాపూర్ నుండి మైలారం, కదిరేపాడు మీదుగా వనపర్తి వరకు శాగపూర్ గ్రామానికి నేడు ఎమ్మెల్యే శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి బస్‌ను ప్రారంభించి కొల్లాపూర్ బస్ స్టాండ్ నుంచి సింగోటం గ్రామం వరకు బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే.కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే. శాగపూర్ గ్రామపంచాయతీ భవన ప్రారంభానికి విచ్చేసిన సమయంలో గ్రామస్తులు తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపవలసిందిగా ఎమ్మెల్యే గారికి విన్నవించగా వారు ఆర్టీసి అధికారులను ఆదేశించి నేడు బస్సును ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో పెద్దాపూర్ వాసి మృతి..

వెల్దండ : మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన నక్క జానకిరామ్ (23) హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదానికి గురై గురువారం మృతి చెందాడు. జానకిరామ్ హైదరాబాద్ లో కుటుంబ సభ్యులతో ఉంటూ పాల డెలివరీ బాయ్ గా పని స్తున్న జానకి రామ్ ను వెనక నుండి డీసీఎం వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన జానకిరాము గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి జానకిరామ్ మృతి చెందాడు. జానకి రామ్ అంత్యక్రియలు శుక్రవారం పెద్దాపూర్ గ్రామంలో ముగిసాయి.

మృతుల కుటుంబాలను నాయకుల పరామర్శ

వంగూరు : వంగూరు మండలం మచినేనిపల్లి గ్రామంలో ఆర్యపల్లి సుజాత(38)అనే మహిళ మరియు గుర్రం హనుమంతు(75)అనే వ్యక్తి మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు ఇరువురి మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పండిత్ రావు, జడ్పిటిసి కెవిఎన్ రెడ్డి ,ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ రెడ్డి , మండల నాయకులు కొండారెడ్డిపల్లి ఉపసర్పంచ్ వేమారెడ్డి,అన్నారం ఉపసర్పంచ్ నారాయణ రెడ్డి, ముత్యాల్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గువ్వ శివశంకర్, వంగూరు ఉపసర్పంచ్ జనార్ధన్,గ్రామ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి,వినోద్,గ్రామస్థులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట మండలం గుంపన్ పల్లి గ్రామానికి చెందిన కేతావత్ లస్కర్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించగా, విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5లక్షల చెక్కును శుక్రవారం బాధిత సతీమణి పార్వతి కి అందజేసిన ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ తులసిరాం, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, లోక్యనాయక్, తిరుపతి యాదవ్, రతన్ సింగ్, విద్యుత్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ

కొల్లాపూం రూరల్ : మండల పరిధిలోని చుక్కాయిపల్లి వార్డ్ లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో బాగంగా శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి డా. పగిడాల శ్రీనివాస్ టీడీపీపార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వార్డ్ లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నిరుపయోగకరంగా ట్రాన్స్‌ఫార్మర్

- డబ్బులు ఇస్తేనే ఫిటింగ్ చేస్తామంటున్న విద్యుత్ అధికారులు ?
- పట్టించుకొని పాలకులు



వంగూరు : నిరుపయోగకరంగా పడేసిన ట్రాన్స్‌ఫార్మర్ వంగూరు మండలంలోని ఉల్లంపల్లి గ్రామ శివారులో నిరుపయోగకరంగా పడేసిన ట్రాన్స్‌ఫార్మర్ కనిపించింది. రైతులు డీడీలు కట్టి తెచ్చుకున్న ట్రాన్సార్మర్ కనెక్షన్ ఇవ్వకుండా చాలా రోజులు దిమ్మెపై ఉంచడంతో ఏదో వాహనం తగిలి అక్కడ ఉన్న విద్యుత్ స్తంభం ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిపోవడంతో ,అక్కడున్న రైతులను అడగగా అదనంగా డబ్బులు ఇస్తేనే ఫిట్టింగ్ చేస్తామని విద్యుత్ అధికారులు తేల్చి చేప్పారని తెలిపారు. రైతులు కరెంటు పని మాకు వచ్చేది కాదు కావున మాకు తెలియదు, విద్యుత్ అధికారులు పట్టించుకోవాలని వారు కోరారు. ఏదేమైనాప్పటికీ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం ధోరణి వహిస్తున్నట్లు కనిపిస్తుందని తెలుస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్ కు కనెక్షన్ ఇవ్వకుండా నిరుపయోకరంగా పడి వేయటం ఎందుకని అటు నుండి వెళ్లే బాటసారులు చర్చించుకుంటున్నారు. కానీ రైతుల గోడు మాత్రం విద్యుత్ అధికారులకు తెలుస్తా లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి వెంటనే కనెక్షన్ ఇచ్చి ఉపయోగం లోకి తీసుకురావాలని పలువురు రైతులు కోరారు.

ఆర్థిక సహాయం అందచేత

కొల్లాపూర్ రూరల్ : అనారోగ్యంతో మరణించిన పారిశుద్ధ కార్మికుడు శీలం వెంకటస్వామి గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన కమిషనర్ సొంటే రాజయ్య.కొల్లాపూర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికుడు(కామటి) శీలం వెంకటస్వామి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలిసి ఈ రోజు ఉదయం మున్సిపల్ కమిషనర్ సొంటే రాజయ్య స్వయంగా శీలం వెంకటస్వామి గారి ఇంటికి వెళ్ళి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కమిషనర్ శీలం వెంకట స్వామిగారి కుటుంబ సభ్యులను పరామర్శించి,10,000/- రూ పాయల ఆర్థిక సహాయంను వారికి అందచేశారు.,వారి కుటుంబ సభ్యులలో ఒకరికి మున్సిపాలిటిలో ఉద్యోగం కల్పిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

వెల్దండ : మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాటిక బుచ్చ య్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. బుచ్చయ్య మృత దేహం పై విలమాలు వేసి నివాళులర్పించారు. బుచ్చయ్య కుటుంబ సభ్యులను గ్రామ టిఆర్ఎస్ నాయకులు కేశమల్ల కృష్ణ శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. కృష్ణ వెంట మాడుగుల వెంకటయ్య, రాములు, కాటిక భాష, సుధాకర్, హరిలాల్, వెంకటేష్, భరత్, అంజ్యానాయక్, ప్రశాంత్, ఉన్నారు.

ఎల్ఓసి అందజేత

కందనూలు : నాగర్ కర్నూల్ పట్టణంలోని 6వ వార్డుకు చెందిన పి.ఎర్రన్న అలివేల దంపతుల కుమార్తె పి. మహేశ్వరి గత కొన్ని రోజులుగా కిడ్నీల సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు,వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక పరిస్థితుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేదు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తేవడంతో వెంటనే ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్పందించి ఆమెకు హైదరాబద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 3 లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించి ఈరోజు అమ్మాయి తల్లిదండ్రులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

వెల్దండ : వర్షాకాలంలో వచ్చే సీజనల్ గాజుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుప్పగండ్ల పల్లె దవాఖాన డాక్టర్ యాదయ్య అన్నారు. శుక్రవారం కుప్పగండ్ల గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డ్రైడే , హెల్త్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల వల్ల వచ్చే రోగాలు , పరిసరాల పరిశుభ్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఓటరు నమోదు

దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలి

- ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



కందనూలు : ఓటరు జాబితాలో నూతనంగా ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితాపై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్, 1వ తేది నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న యువత ఆన్లైన్ ద్వారా కానీ ఫారం-6 ద్వారా కానీ దరఖాస్తు చేసుకు నేందుకు జూలై ,15 వరకు చివరి తేదిగా ప్రకటించడం జరిగిందన్నారు. జూలై ,15 నాటికి వచ్చిన అన్ని దరఖాస్తులను బూత్ లెవల్ అధికారులు గడప గడపకు తిరిగి పరిశీలన అనంతరం అర్హత కలిగిన దరఖాస్తులను జూలై, 27 లోపు పరిష్కరించాలని సూచించారు. క్షేత్ర స్థాయి లో పరిశీలించి అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు, సరైన వెలుతురు, తాగునీరు, మరుగు దొడ్లు, దివ్యంగులకు ర్యాంప్, విద్యుత్ కనెక్షన్, ఫర్నిచర్ ఉండేవిధంగా చూసుకొని అవసరమైన వాటికి మరమ్మతులు చేయించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఎ.అదనపు ఎనికల ప్రధాన అధికారి లోకేష్ కుమార్, అదనపు కలెక్టర్ మనుచౌధరి, అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవో లు రాజేష్ కుమార్, పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ,సౌకర్యాల ఏర్పాటు బీఆర్ఎస్ లక్ష్యం :ఎమ్మెల్యే

నవతెలంగాణ- తెలకపల్లి



తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం, వారికి మెరుగైన రవాణా సౌకర్యాలను, రోడ్డు రవాణాను చేరువ చేయడం లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో 3 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో గడ్డంపల్లి గ్రామం నుండి కొల్లాపూర్ పిడబ్ల్యూడి రోడ్ వరకు కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు, కులవృత్తులకు, పేద ప్రజలకు, వివిధ రంగాలలో పనిచేసే కార్మికులకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను చేరువచేసి ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావడానికి కృషి చేస్తున్నారని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలలో సంపద పెరిగే విధంగా ప్రజలు బలోపేతం కావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు .తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకానీ శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి ఈదుల నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మిద్దె లక్ష్మయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎం యాదయ్య, రైతుబంధు మండల అధ్యక్షులు జి మాధవరెడ్డి, పెద్దపల్లి బంగారయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు పార్టీ నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతిపక్షం పైన పాలక పక్షం ధర్నా చేయడం సిగ్గుచేటు

అచ్చంపేట : ప్రతిపక్షం నాయకుని పై పాలకపక్షం నాయకులు ధర్నా చేయడం సిగ్గుచేతను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను అధికార పార్టీ భారత రాష్ట్ర సమితి మంత్రులు, నాయకులు వక్రీకరించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. వాస్తవానికి రాష్ట్రంలో 9 గంటల విద్యుత్ కరెంటు సరఫరా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తు చేశారు రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో 24 గంటలు సరఫరా అవుతుందో నిరూపించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షం పైన ధర్నా చేయడం కిరికిపంద చర్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధికార దుర్వి నియోగానికి పాల్పడుతున్నారని అన్నారు.

కొల్లాపూర్ లో బహిరంగ సభను జయప్రదం చేయండి.

ఈనెల 20న కొల్లాపూర్ లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వంశీకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరు అవుతున్నారని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ వై.శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ గౌరీశంకర్, నాయకులు న్యాయవాది రాజేందర్, మహబూబ్ ఆలీ, కటకం రఘు , రాఘవులు , యుగేందర్ గౌడ్, కపిలవాయి శేఖర్ ,తదితరులు ఉన్నారు.

పెరుగుతున్న కూరగాయల ధరలను తగ్గించాలి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత

నవ తెలంగాణ కందనూలు



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు రోజు వాడే నిత్యావసర కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ కేంద్రాన్ని సందర్శించిన ఆమె వారితో మాట్లాడుతూ కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల వాటిని కొనలేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఇది మూలంగా వ్యాపారం పూర్తిగా నష్టపోయి ప్రజలకు విక్రయించలేకపోతున్నామని వ్యాపారస్తులు వాపోతున్నారు ధరలు పెరగడం వల్ల దీని మూలంగా ప్రజలకు కూరగాయలు విక్రయించలేక ఆర్థికంగా నష్టపోతున్నామని వ్యాపారస్తులు వాపోయారు. ఇప్పటికైనా కూరగాయల ధరలను నియంత్రణలోకి తెచ్చి ప్రజలకు సబ్సిడీ ద్వారా విక్రయించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీలక్ష్మి జిల్లా సహాయ కార్యదర్శి సునీత జిల్లా కమిటీ సభ్యులు జయలక్ష్మి పరిహాన తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలపై సీఎం స్పందించాలి : సీఐటీయూ



పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై సీఎం కేసీఆర్ వెంటనే స్పందించాలని జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు శుక్రవారం తొమ్మిదవ రోజు పాల్గొని సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ ఇంద్రకంటి భాగస్వామి, మండల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షుడు సిద్దయ్య గ్రామపంచాయతీ కార్మికులు మద్దిలేటి , వాటర్ మల్లయ్య, ఎదురపల్లి రవి, రాఘవేందర్, వెంకటయ్య, కె రాముడు, సాతాపూరు మల్లేష్ ,ఎల్లమ్మ ,చెన్నమ్మ ,చంద్రకళ, దేవమ్మ బాలమ్మ ,జలాల రేణుక ,డ్రైవర్ రాముడు, రాంబాబు గౌడ్, పలు గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికులకు నిరవధిక సమ్మెలో శుక్రవారం బీఎస్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ, కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ గోపాల్ సమ్మెలో పాల్గొని వారికి సంపూర్ణ మద్దతును తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ అసెంబ్లీ సెక్రటరీ గగనం శేఖరయ్య, మండల ఇంచార్జ్ పుట్టపాక విష్ణు, నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు మునిస్వామి, మహిళా కన్వీనర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట / బల్మూరు: ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాగర్ కర్నూల్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ దానం బాలరాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్. అచ్చంపేట మండల కార్యదర్శి ఎం బాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బల్మూరు, తిమ్మాజిపేటమండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. తిమ్మాజీపేట మండల కేంద్రంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఉస్మాన్, నాయకులు హర్షవర్ధన్ రెడ్డి ,నరసింహారెడ్డి, మాధవులు, లక్ష్మయ్య ,మండల యువత అధ్యక్షులు వరుణ్ కుమార్ ,బల్మూరు మండల అధ్యక్షులు నిరంజన్, శంకర్ శివ రాజు కొండయ్య బొందయ్య పర్వతాలు ముస్తాఫ్ సైదులు బాలస్వామి లక్ష్మమ్మ ముత్యాలమ్మ పెద్ద లక్ష్మమ్మ తిరుపతమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు .

పదర : జీవో నెంబర్60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ వ్యవస్థ రద్దు చేయాలని బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని అధ్యక్షులు కొయ్యల ఆంజనేయులు అన్నారు. పదర గ్రామపంచాయతీ వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె చేశారు.కార్యక్రమంలో అధ్యక్షులు కొయ్యల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు అంజమ్మ, సైదులు, జనార్ధన్, ఎల్లయ్య, జనార్ధన్, ఎల్లమ్మ, బాలయ్య, అంజి, మనోహర్, రాజయ్య, అంజి,ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల పై ప్రభుత్వం మొండి వైఖరి విడాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. కోల్లాపూర్ మండల కేంద్రంలో 9రోజు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కొల్లాపూర్ మండల నాయకులు నరసింహ మాబు, బాలస్వామి చంద్రమ్మ సత్యం మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు.

వెల్దండ : తమ సమస్యల పరిష్కారాన్ని కోసం న్యాయబద్ధంగా శాంతియుతంగా దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా యూటీఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఏపీ మల్లయ్య అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తో కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ పత్రిక ఎడిటర్ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు మురళీధర్ , యాదయ్య, కృష్ణయ్య, లక్ష్మీ నారాయణ , విమల్ ,నీలమ్మ , రుక్మయ్య , యాదయ్య తదితరులు ఉన్నారు.

వంగూరు : ఎమ్మార్పీఎస్ వంగూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు 25 కేజీ ల బియ్యం 5 కేజీ ల చికెన్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అందించారు. కార్యక్రమంలో మండల ఉపా అధ్యక్షుల అర్కపల్లి భగవంతు ప్రధాన కార్యదర్శి జంతుక బాలస్వామి గుద్దటి శ్రీనివాసులు పారిశుద్ధ్య కార్మికులు శ్రీనివాసులు అరేకంటి వెంకటయ్య దొడ్డి మల్లేష్ ,లింగమయ్య తదితరులు పాల్గొన్నారు

తాడూర్ : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు తొమ్మిదో రోజు మండలంలోని సీఐటీయూ ,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో బాలయ్య వెంకటయ్య ఆనందు, బాలస్వామి, సుబ్బయ్య ,రాములు, కృష్ణయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్మిక సిబ్బంది అర్ధనగ్న ప్రదర్శన తో మోకాళ్ళపై కూర్చుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాములు ఉపాధ్యక్షుడు శేఖర్ ప్రధాన కార్యదర్శి సాయిబాబు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో చేస్తున్న నిరవధిక సమ్మె 9వ రోజు చేరుకున్న సందర్భంగా మండల కేంద్రంలో సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు.కార్యక్రమంలో బొబ్బిలి కాశన్న గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గ్రామ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ్మా యాదవ్, బి ఎస్పీ జిల్లా ఇంచార్జి కరంగి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరానికి వెళ్లి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బంకల లక్ష్మీన్, నియోజకవర్గ ఇన్చార్జి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం సీనియర్ నాయకులు బి.దాసు,విష్ణు పెంట్లవెల్లి మండల ఉపాధ్యక్షుడు నాగ శేషు,పాండు,ప్రకాష్, గణేష్ చింటూ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఊరుకొండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంప్లాయిస్ వాయిస్ ఎయిర్టెల్ కె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ. కార్మిక సంఘాల ఐక్య వేదిక జేఏసి ఆధ్వర్యంలో ఊరుకొండ మండల కేంద్రంలో గత 9రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహించారు. కొనసాగుతున్న సమ్మె శిబిరం వద్ద పాల్గొని ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్, సిఐటియు రాష్ట్ర నాయకులు కే.వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, పాల్గొన్నారు.







సమ్మెలో పార్ట్ టైమ్ స్వీపర్స్.. అపరిశుభ్రంగా పాఠశాలలు..



వెల్దండ : ప్రభుత్వ పాఠశాలల్లో పార్ట్ టైమ్ స్వీపర్లుగా పనిచేసే కార్మికులు సమ్మెలు చేపట్టడంతో మండల పరిధిలోని ఆ గ్రామాలలో పాఠశాలలు పూర్తిగా అపరిశుభ్రంగా మారాయని వెల్దండ ఎమ్మార్సీ పాఠశాల హెచ్ ఎం జైపాల్ రెడ్డి అన్నారు. వెల్దండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణ , తరగతి గదులు పూర్తిగా పారిశుధ్యం లోపించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలో పారిశుధ్య పనులు చేపించాలని ఆయన కోరారు.

ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి : సీపీఐ(ఎం)



కందనూలు: నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో 1997లో గ్రామంలోని పేదలకు 314 సర్వే నెంబర్లు 192 ఇండ్ల పట్టాలు పేదలకు పంపిణీ చేశారని కానీ స్థలాలు చూపించలేదని మంతటి గ్రామంలో పెద్దముదునూరు గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని వాటిని వెంటనే పేదలకు పంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలోని ఏవో కు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సుభాష్, వెంకటేష్, శివకుమార్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ముదిరాజులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముదిరాజుల భవనానికి ముది రాజులతో కలిసి శుక్రవారం భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల భవన నిర్మాణానికి తనవంతు సహాయ, సహకారం అందిస్తానని తెలిపారు.అనంతరం ముదిరాజు ప్రతినిధులు ఎమ్మెల్యేకు గజమాల వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ తులసిరాం, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, లోక్యనాయక్, తిరుపతి యాదవ్, గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

చెంచు గిరిజనులకు పశుగ్రాసం విత్తనాల పంపిణీ,

పదర : మండల పరిధిలోని చిట్లంకుంట గ్రామంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాడి పశువులు గల 38 మంది ఆదివాసి చెంచు గిరిజన రైతులకు పశు గ్రాసం విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గడ్డి క్షేత్రం రీజనల్ రీజనల్ రాష్ట్ర సంచాలకులు బన్వీర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గడ్డి విత్తనాలు నాలుగు సంవత్సరాల వరకు పెరుగుతూనే ఉంటుందని మొదటి కోత 45 రోజుల తర్వాత నే గడ్డిని కోయాలని ఆయన సూచించారు. హైదరాబాదులోని మా గడ్డి క్షేత్రంలో 40 రకాల గడ్డి విత్తనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పదర పశువైద్యాధికారి డాక్టర్ మారుతి ,అభివృద్ధి అధికారి జీవ రత్నం, నిఖిల్ గౌడ్, సంస్థ సమన్వయకర్తలు సురేష్ గౌడ్, ఇస్మాయిల్, అంజయ్య అనిత, తిరుపతి, పిన్నయ్య లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా హజ్రత్ బాలే షహీద్ దర్గా ఉర్సు

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువు కట్టపై వెలిసిన హజ్రత్ బాలే షహీద్ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలు ఘనంగా శుక్రవారం దీపారాధనతో ఉత్సవాలు ముగిశాయి. గురువారం రాత్రి ఖాజీపుర వీధిలోని దర్గా ముతావల్లి మహమ్మద్ ఫయాజ్ నివాసం నుంచి గంధం ఊరేగింపుగా బయలుదేరింది. అంతకుముందు ఆయన నివాసంలో ఖవ్వాలి,ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లీలు మహమ్మద్ ఫయాజ్ ఖాన్, మహమ్మద్ అయాజ్ ఖాన్, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ సాదిక్ పాషా నక్ష బంది, షేక్ యాఖూబ్ బావాజీర్,షేఖ్ అబ్దుల్లా బావాజీర్, జామియా నిజామియా ఆలిం మహమ్మద్ షాకీర్ సిద్దిఖీ, మున్సిపల్ కౌన్సిలర్ లు మహమ్మద్ ఖాజా ఖాన్, మహమ్మద్ నిజాం లతోపాటు ముస్లిం మత పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలను ఎంపీడీవో పరిశీలన

తాడుర్ : మండల కేంద్రంలోని 7వ 8 వ వార్డులో ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతలను పరిశీలించిన ఎంపీడీవో గంగమోహన్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంకుడు గుంతలను త్వరగా పూర్తి చేయాలని నీటిని నిల్వ ఉండి ఇంకుడు గుంతలకి ఇంకేటట్లు చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్ డిప్యూటీ సర్పంచ్ బుచ్చయ్య గ్రామ యువకులు రాజు పరశురాములు రమేషు ఆంజనేయులు కారోబార్ శివ వీరయ్య తదితరులు ఉన్నారు ఉన్నారు

IN THE COURT OF THE M.A.C.T. CUM III ADDL.DIST.JUDGE (FAMILY COURT)AT MAHABUBNAGAR
O.P.No. 374 of 2019

Between:
Baiya Anjamma ....Petitioner
And
Kante Rakesh and others ......Respondents

TO,
Kante Rakesh, S/o.K.Rama Krishna,aged 29 years,occ;Driver of Toofan Bearing No.TS-06-UB-2157,R/o.Jetprole village of Pentlavelly mandal,Nagarkurnool Dist., ...Respondent No.1

Kante Rama Krishna, S/o.K.Buch anna, aged about not known but major,occ; owner of the Toofan Bearing No.TS-06-UB-2157,R/o.Jetprole village of Pentlavelly Mandal,Nagarkurnool district. ...Respondent No.2

Take notice of the fact that in the above O.P.filed for compensation U/s.166 M.V.Act,1988 against you and two others and it is posted on 17-08-2023 for your appearance,in person or through an Advocate,in case you failed to appear before this Hon'ble court on 17-08-2023 at 10;30 A.M. the case will be decided as expate against you.

//By order of the court//

B.HANMANTHU
B.A.L.L.B.,
ADVOCATE,
H.No.1-7-57/3/A/2,
Near Old Bus Stand,
Monappagutta,
Mahabubnagar.
Cell:9701261226

మహిళలు రాణించాలి : ఎమ్మెల్యే

• జొన్న రొట్టెలు తయారీ కేంద్రం ప్రారంభం



మల్దకల్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలం కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య వారి సౌజన్యంతో సభ్యురాలు నాగమణివెంకటేష్ జొన్న రొట్టెల తయారీ కేంద్రాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. చిన్న కుటీర పరిశ్రమలను ఏర్పాటుకు మహిళా సమాఖ్య వారి బ్యాంకుల సహకారంతో రూ.2లక్షల 40 వేలు మంజూరైనట్లు తెలిపారు. సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న సర్పంచ్ యాకోబ్, మండలం అధ్యక్షుడు వెంకటన్న , బీఆర్ఎస్ నాయకులు అజయ్, నారాయణ, నర్సింహులు, తిమ్మరాజు, యూత్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ , నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ ..



గద్వాల : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కన్వీనర్ కొండాపురం హనిమిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ , గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బీఆర్ఎస్ నాయకులు అజయ్ , భాస్కర్, బీచుపల్లి, యూత్ మండల అధ్యక్షుడు వేణు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం నారాయణపేట మండలం, జాజాపూర్ శివారులోని అప్పక్‌పల్లి గ్రామంలో నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను ఎస్పీ, డీఎస్పీ కె.సత్యనారాయణ, ఎస్సై సురేష్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని , నాణ్య తతో నిర్మాణంలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. రూరల్ పోలీస్ స్టేషన్ నూతన బిల్డింగ్ పూర్తయ్యేవరకు ప్రైవేట్ బిల్డింగ్ లో నూతన రూరల్ పోలీస్ స్టేషన్ త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

అలంపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ

అలంపూర్ : స్థానిక పోలీస్ స్టేషన్‌ను జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ సృజన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బంది విధుల నిర్వహణ, కేసుల రికార్డులు, పార్కింగ్ స్థలం, రిసెప్షన్ నిర్వహణ, కోర్టు విధులు, 100 డయల్ తదితర అంశాలపై చర్చించి, పలు సూచనలు చేశారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను ఎస్పీ సృజన దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్సై మహేందర్, సీసీ లోహిత్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

మల్దకల్ : ఆదిశిలా క్షేత్రం మల్దకల్ స్వయంభూలక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గద్వాల డీఎస్పీ రంగస్వామి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీఎస్పీకి ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు, అర్చ కులు మధుసూదనా చారి, రవి స్వాగతంపలికి దేవా లయంలో పూజలు నిర్వహి ంచారు. ఇటీవల గద్వాల నుంచి బదిలీ అయిన రంగ స్వామి ఆయురా రోగ్యాలతో ఉండాలని ప్రార్థి స్తూ ఆలయ చైర్మన్ స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కళ్యాణ్ కుమార్, ఏఎస్ఐ ఈశ్వరయ్య, పూజయ్య పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయవంతం

నారాయణపేట టౌన్ : 14/7/2023 రోజు అంతరిక్ష చరిత్రలో భారత పతాకం మరోసారి రెపరెపలాడింది. ఇస్రో చేపట్టిన చంద్రయాన్ -3 ప్రయోగము విజవంతమైనదని ఇస్రోపై అండగా నిలిచినటువంటి శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల జాజాపూర్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చంద్రాయన్ -3 ప్రయోగాన్ని చూసి అందరూ అభినందించారు. ఈ ప్రయోగాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిజి కనకప్ప జిల్లా సైన్స్ అధికారి హెచ్. భాను ప్రకాష్ , మాధవి, విజయ్ కుమార్, మధుసూదన్ రావు వీక్షించారు.

నూతన ఎస్సైకి సన్మానం

ధరూర్ : నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై శివానందన్ గౌడ్‌ను ధరూర్ పోలీస్ స్టేషన్‌లో . స్వామి, జగన్ శాలువా కప్పి సన్మానించారు. శుక్రవారం ధరూర్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎస్సై శివానందన్ గౌడ్‌ని మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని వారు కోరారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నారాయణపేటటౌన్ :నాణ్యమైన భోజనం అందించాలనిబీసీ అభివృద్ధి జిల్లా అధికారి కృష్ణమాచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని బీసీ కళాశాల వసతి గృహాన్ని బీసీ అభివృద్ధి జిల్లా అధికారి కృష్ణమాచారి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఇస్తున్న మెను, ఆరోగ్యం, చదువు విషయాలపై ఆరా తీశారు. అనంతరం వసతి గృహ సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉంటూ తాజా కూరగాయలతో వంట చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లను ప్రతిరోజూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ముందుగా వసతి గృహ పరిసరాలు, మరుగుదొడ్లు, వంటరూంలో ఉన్న కూరగాయలను,సన్న బియ్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ మసూద్, మంజుల సిబ్బంది పాల్గొన్నారు.

గట్టు : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ కొండారెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతిరోజు నాణ్యమైన భోజనానికి విద్యార్థులకు మెనూ ప్రకారం వడ్డించాలని సూచించారు. లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింహులు ,రవిప్రకాష్ , ఉపాధ్యాయులు, సీఆర్పీ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పాండురంగరాజు

అయిజ : అయిజ కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా పాండురంగ రాజుకు అయిజ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ టౌన్ సెల్ ఉప్పరి బస్వ రాజులు నియమితులయ్యారు. అల్లంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ చేతులు మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియమాకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి. కి, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి : సీపీఎం



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని బాపన్‌పల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున ఉషపోల్ల పాండు ఆయన భార్య ఇద్దరు పిల్లలతో బండల కప్పు ఇంట్లో నిద్రిస్తుండగా ఒక్కసారిగా ఓట్లు సరాలు బండలు పైకప్పు కూలి మీద పడగా చుట్టుపక్కల వారు అప్రమత్తమై బండల కింద చిక్కుకున్న కుటుంబాన్ని బయటకు తీసి నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు. పాండు పెద్ద కూతురు శ్రీదేవి పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం సీపీఎం నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ గౌడ్, అంజిలయ్య గౌడ్, జోషిలు సంఘటన స్థలాన్ని సందర్శించారు. దామరగిద్ద తాహసీల్దార్ ప్రమీలతో ఫోన్లో మాట్లాడి బాధిత కుటుంబానికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని ఆకాంక్షించారు. తక్షణం ఆర్థిక సాయం చేయాలని, ఇల్లు కూలి పోయి నిరాశ్రయులైన బాధితులకు ప్రభుత్వమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాపన్‌పల్లిలో జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించి పాండు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి , హనుమంతు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు చర్యలు : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నులిపురుగుల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. ఈ నెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ ఏర్పాట్లపై ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ సెంటర్లు, కళాశాలలు, ప్రైవేట్ , ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర ను నీళ్లల్లో తాగించాలని, 2 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు 1 మాత్రను నీళ్లల్లో తాగించాలని, 3 నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఒక మాత్రను మింగిం చాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 1- 19 సంవత్సరాల వయసున్న పిల్లల తల్లిదండ్రులందరికి ఈ మాత్రల పై అవగాహనా కల్పించి, వారి పిల్లలకి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పాటు, విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, అన్ని హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలు , పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, అన్ని విద్యాసంస్థలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఆదేశించారు.19 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి పిల్లవాడి కి ఈ మాత్ర తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . నులిపురుగులవల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపంకడుపు నొప్పి, వికారం వాంతులు వంటివి జరుగుతాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా పిల్లలను కాపాడేందుకు తప్పనిసరిగా ఆల్బండ జోల్ మాత్రలు వేయించాలని అన్నారు.ఈ మాత్రలు ఎట్టి పరిస్థితులలో పరగడుపున వేయించవద్దని, తిన్న తర్వాతనే వేయించాలని అన్నారు. జిల్లాలో ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసున్న పిల్లలను రెండు లక్షల 1,68,425 మందిని గుర్తించడం జరిగిందని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో వైద్యాధికారి, ఇతర సంక్షేమ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలు వేయించాలని తెలిపారు. 20న ఏదైనా కారణం చేత ఆల్బెండజోల్ మాత్రలు వేయించని పిల్లలకు 27న నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో వేయించాలని, మిగిలి పోయిన వారందరికీ మాత్రలు వేయించాలని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ విషయంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఏఎన్ఎం, ఆశా వర్కర్ల సమక్షంలోనే ఈ టాబ్లెట్లు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ కడుపుతో ఏ ఒక్కరికి మాత్రలు వేయించవద్దని అన్నారు. జిల్లాకు రెండు లక్షల 34 వేల మాత్రలు వచ్చాయని, వీటన్నిటిని సక్రమంగా వేయించే బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ తో పాటు, ఇతర అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం లో కీటక జనిత వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని , గ్రామాలలో మురికి నీటి గుంతలు లేకుండా పూడ్చి ,మురికి కాలువలు వర్షాకాలం లో నీరు కలుషితం కావడం వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ,డైఏరియా, వైరల్ ఫీవర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ,ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటి ఫీవర్ సర్వే చేయాలనీ, గ్రామంలో పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా స్ప్రే చేయాలనీ అధికారులకు ఆదేశించారు. శుభ్రం చేసి , మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసమావేశంలో జెడ్పీ సీఈఓ ముసయిదా బేగం, డీపీఓ శ్యామ్ సుందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ ,డా క్టర్ సిద్దప్ప, డాక్టర్ స్రవంతి,జిల్లా విద్యాశాఖ అధికారి సిరాజుద్దీన్ ,బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్వేత ప్రియదర్శిని, శ్రీధర్‌రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆధునిక వసతులతో పంచాయతీ భవనాలు

• ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఊట్కూర్ : పురాతన పంచాయతీ భవనాల స్థానంలో అత్యంత ఆధునిక వసతులతో విశాలమైన పంచాయతీ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిప్రస్‌పల్లి , కొత్తపల్లి , మల్లేపల్లి, నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రం ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి పనులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు.రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ , దళిత బంధు , పింఛన్లు, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ తదితర అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. పుట్టిన పాప నుంచి ముసలమ్మల వరకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి , ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు సుమంగళ మాణిక్యమ్మ , స్వాతి, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం..

రైతుల సంక్షేమమే ధ్యేయం అని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిప్రాస్‌పల్లి గ్రామంలో రైతులకు కందుల (ధాన్యం) చిరు సంచులను మక్తల్ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి రైతులకు ఆదు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనా రాయణ రెడ్డి , సర్పంచ్ సుమంగళ , ఎంపీటీసీ రవి ప్రసాద్‌రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి , వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుంది..

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని బాపూర్ గ్రామ బీటీ రోడ్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి తిప్రస్ పల్లి సర్పంచ్ సుమంగళ, ఎంపీటీసీ రవికుమార్ , మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్ పంచాయతీ కార్యదర్శి జావీద్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తిప్రస్ పల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్ తోపాటు బాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి

• సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకుల అరెస్ట్ , విడుదల



నారాయణపేటటౌన్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ధర్నా ఉద్రిక్తతకు దారి తీసింది సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏ ఐ టీయూసీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 6 నుంచి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌కు అంబేద్కర్ చౌరస్తా నుంచి బయలు దేరగా మున్సిపల్ పార్క్ దగ్గర పోలీసులు అడ్డగించి సీపీఎం జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామిరెడ్డి, సీపీఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు కాశీనాథ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, సీఐటీయూ జిల్లా నాయకులు జోషి, ఇఫ్టూ జిల్లా నాయకులు నర్సింహ తధితరులను పోలీస్ స్టేషన్‌కు తరలించి అనంతరం విడుదల చేశారు. అంతకు ముందు జరిగిన సభలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 19వేలు చెల్లించాలని, జీవో నెంబర్ 51 ప్రకారం అమలు చేస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సఫాయి కార్మికుడు సిపాయితో సమానమని సీఎం కేసీఆర్ పొగడ్తలతో కార్మికుల కడుపు నిండదని వారికి కనీస వేతనం అమలు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు . కార్మికులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి అధికారులు వచ్చేదాకా కదిలేది లేదని తమ సమస్యలు కలెక్టర్ వినాలని భీష్మంచి కూర్చోవడంతో అక్కడికి అధికారిని పిలిపించడంతో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ ఆంజనేయులు, జిల్లా నాయకులు గోవిందరాజు,ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కిరణ్ , సీఐటీయూ గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు రమేష్ ,లక్ష్మణ్ , ఇమ్రాన్ , మొగులయ్య, రామచంద్రిలతో పాటు వెయ్యి మంది గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలి : డీఎస్పీ



నారాయణపేటటౌన్ : నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కే. సత్యనా రాయణ , సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో పెండింగ్ కేసు లపై పోలీసు అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులపై సీఐలను, ఎస్ఐలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రౌడీలు, కేడీల కదలికపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి.. ఏ ఏ అంశాలు కోడీకరించాలి తదితర అంశాలపై వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్‌ఓపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలన్నారు. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా ఛేదించాలన్నారు. కేసుల ఛేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలన్నారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు.సమావేశంలో సీఐలు శ్రీకాంత్ రెడ్డి, రామ్ లాల్, జనార్ధన్, రవి బాబు, ఎస్సైలు సురేష్, పర్వతాలు, శ్రీనయ్య, హరిప్రసాద్ రెడ్డి ,శ్రీనివాసులు, నరేందర్, విక్రమ్, విజయ భాస్కర్, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ఏక కాలంలో రుణమాఫీ చేయాలి

– తెలంగాణ రైతు సంఘం నాయకులు

ఊట్కూర్ : రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ తిరుపతయ్యకు వివిధ డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2018 ఎన్నికల ముందు టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలో రైతులకు పంటల రుణమాఫీ చేస్తామని, కొత్త రుణా లు ఇస్తామని హామీ ఇచ్చి రెండోసారి అధికారంలో వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయ లేదని విమర్శిం చారు. తెచ్చిన అప్పులకు వడ్డీ రెండి ంతలై రైతులపై పెనుభారం పడిందని పేర్కొన్నారు. బ్యాంకర్లు రైతుబంధు పథకం డబ్బులు అప్పు ఖాతాలో చేయకుండా నేరుగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వడ్డీతో సహా పంట రుణాలు మాఫీ చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శంకర్, సీఐటీయూ మండల కన్వీనర్‌తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని వినతి

జోగులాంబ గద్వాల : తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని పాలమూరు విశ్వవి ద్యాలయం పీజీ సెంటర్ అధ్యాపకులు శుక్రవారం గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యా లయాలలో పనిచేస్తున్న అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని గౌరవ ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేస్తూ మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద 15-7-2023న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చలో ఓయూ క్యాంపస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం భోజన విరామ సమయంలో గద్వాల పీజీ సెంటర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యారాణి మద్దతు తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మీరు ఇచ్చిన వినతిపత్రంతో పాటు నా లెటర్ హెడ్‌తో సీఎంకి ఫార్వర్డ్ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, వి.గణేష్ , డాక్టర్ గోపీనాథ్ రాథోడ్, డా. కొప్పుల మహేందర్, నవీన్ గౌడ్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

రాబోయేది ఇందిరమ్మ రాజ్యం : మాజీ ఎమ్మెల్యే

ఉండవల్లి : రాబోయేది ఇందిరమ్మ రాజ్యం అని పీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని బైరాపురం బసాపురం గ్రామాల్లో జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ నాయకత్వంలో దళితులు ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన హామీలను నెరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పటేల్ విశ్వవర్ధన్ రెడ్డి, మండలంలోని మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

'నేషనల్ డీ వార్మింగ్ డే' పై అవగాహన

ఊట్కూర్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో నేషనల్ డీ వార్మింగ్ డే కార్యక్రమంపై ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సాయిరాం, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ అవగాహన కల్పించారు. ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ ఎలా చేయాలి, దాని సైడ్ ఎఫెక్ట్స్, నివారించడం ఎలా అనే దానిపై అవగాహన కల్పించారు. మాత్రల పంపిణీ నేషనల్ డీర్మింగ్ డే ప్రముఖతపై స్థానిక సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ నెల 20న ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం తర్వాత అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నరసింహులు, మణిమాల, సురేష్, ఆరోగ్య కార్యకర్తలు, సుజాత, కవిత , మహేశ్వరి, మంజుల, గోవిందమ్మ, దేవిక, మంజుల ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

'రామాంజనేయ ట్రేడర్స్ ప్రారంభం'

ధరూర్ : మండల కేంద్రంలో మల్దకల్ నూతనంగా రామాంజనేయ ట్రేడర్స్ ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతన షాపును ప్రారంభించిన జిల్లా చైర్మన్, జిల్లా కన్వీనర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు,రంగస్వామి ధరూర్ మండల ఉపాధ్యక్షుడు మునెప్ప, నాయకులు జగదీష్, అడవి ఆంజనేయులు, కృష్ణ, నరేష్, దరెప్ప, సవారన్న, నాగరాజు, కృష్ణ, ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు బోర్డు వితరణ

మల్దకల్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ఆవరణలో చెట్లు పెరగడం వల్ల కళాశాల పేరు బయటి వారికి కనిపించకుండా ఉంది.దీంతో కళాశాల కెమిస్ట్రీ లెక్చరర్ రామాంజ నేయులు గౌడు కళాశాలకు పేరుతో కూడిన బోర్డును వితరణ చేశారు. ఈ బోర్డును కళాశాల ప్రిన్సిపాల్ రోడ్డు వైపున ఐజ గద్వాల్ దారి గుండా వెళ్లే వారికి కనిపించే విధంగా ఏర్పాటు చేస్తూ వితరణ చేసిన అధ్యాపకుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ లింగం ,అధ్యాపకులు నర్సింహులు, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, తిమోతి , జయరాం, శ్రీనాథ్, ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్రెప్పనాయుడు అంతిమ యాత్రలో .. శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్

గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామానికి చెందిన జైనడిగడ్డ యువత సమన్వయ కర్త కర్రెప్పనాయుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాట్స్) చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్.. మండలంలోని ఇందువాసి గ్రామానికి చేరుకొని ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పిం చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్రెప్పనాయుడు కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు , బీఆర్ఎస్ నాయకులు హన్మంతునాయుడు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, జైనడిగడ్డ యువత జిల్లా, మండల, గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు అమలు చేయాలి

అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించాలని ఎంఈఓ అశోక్కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెను ఛార్జీలు పెంచాలని, గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించి రేటు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు నాగవేణి, మునెమ్మ, మసూమ్, బీ. రాధమ్మ లక్ష్మీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
జోగులాంబ గద్వాల జిల్లా
5
శనివారం 15 జూలై 2023

మాజీ మంత్రి గ్రామంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-చిన్నంబావి

మండల పరిధిలోని పెద్దదగడ గ్రామానికి చెందిన జూపల్లి అనుచరులు కొల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మాజీ మంత్రి సొంత ఊర్లో అసమ్మతితో ఎమ్మెల్యే పనితీరు నచ్చి గ్రామ సంక్షేమంవైపే పెద్దదగడ గ్రామ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీరం కొల్లాపూర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షితులై చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామ ఉపసర్పంచ్ చిన్న కొండయ్య, గ్రామ వార్డుసభ్యులు బాలకృష్ణ, మైబూస్, నాగరాజు, ముని, మంగలి రాజు తదితరులు 20 సంవత్సరాల పాలనలో సొంత ఊరిలో ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం చేతకాని, గ్రామాన్ని అభివృద్ధి చేయలేని వారు ఇంకా నియోజకవర్గాన్ని ఏమీ అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అందరం కలిసికట్టుగా బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేయాలని, కొల్లాపూర్ ప్రాంత అభివృద్దే మన అందరి ధ్యేయమని, అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో భవిష్యత్తులో కొల్లాపూర్ నియోజకవర్గంను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకుపోదమన్నారు.

జీపీ కార్మికుల సమ్మె..కనిపించడం లేదా ఎమ్మెల్యే ..?

నవతెలంగాణ -బల్మూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కనిపించడం లేదా ఎమ్మెల్యే సారు.. అంటూ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజును గ్రామపంచాయతీ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా వారు నవ తెలంగాణతో మాట్లాడుతూ.. ప్రతిరోజు వాట్సప్ లలో టీవీలలో పత్రికల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామంటూ.. ఈ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందంటూ.. ప్రజలు కార్మికులు సుఖంగా ఉన్నారని చెప్పుకునే ఎమ్మెల్యే సార్ మేము గత వారం రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె కొనసాగిస్తుండగా ఒక్కరోజు కూడా మా శిబిరానికి రాలేదు సారు ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలను విమర్శించేందుకు వాట్సాప్ లలో ఒకరికి మించి ఒకరు పెట్టుకుంటున్నారు కానీ మా సమస్యలను వినడం లేదని అంటున్నారు. మా సమస్యలు ఒక్కసారి వినండి సారు... మా శిబిరానికి రావాలి సారు అంటూ కార్మికులు కోరుతున్నారు. పంచాయతీ కార్మికులను మండలంలో



ఎన్నో సందర్భాలలో సభలు సమావేశాలలో గ్రామపంచాయతీ కార్మికుల పనితీరు మెచ్చుకున్న మీరు ఇప్పుడు ఎందుకు మొఖం సాటేసుకున్నారు సారూ అని ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు మీ వంతుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఒక లేఖ రాయండి ఎమ్మెల్యే గారు అంటూ కోరుతున్నారు. గ్రామాలలో ప్రైవేటు వ్యక్తులతో పారిశుద్ధ్యం పనులు చేయించేందుకు ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ కార్యదర్శులను ప్రభుత్వం ఆదేశిస్తున్నట్లు ఇది ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ వారు కూడా మా సమస్యలను సమ్మెను అర్థం చేసుకొని మాకు సహకరించాలని కోరారు. మా న్యాయమైన సమస్యలను సమ్మెను నేరుగారిచేందుకు ప్రైవేటు వ్యక్తుల ను పెట్టుకుంటున్నారని అలాంటి చర్యలకు పాల్పడితే తాము తమ యూనియన్ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా మా అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గారు స్పందించి మా న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి లేఖ రాయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

యువతి యువకుల్లో నైపుణ్యాన్ని వెలికితీయాలి

- జడ్పీ చైర్మెన్ లోక్నాథ్ రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

యువతి యువకుల్లో నైపుణ్యాన్ని వెలికితీయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేసి విజయాన్ని అందుకోవాలని జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా పరిధిలోని బుద్దారం గ్రామంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా యువ ఉత్సవం కార్యక్రమం భారత ప్రభుత్వ యువజన సర్వీసుల క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. వివిధ అంశాలలో గెలుపొందిన యువతి యువకులకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ యువత కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేసి విజయాన్ని అందుకోవాలని ఆయన అన్నారు. దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో యువతకు స్ఫూర్తిదాయకంగా యువజన ఉత్సవాలను నిర్వహించి యువత మంచి మార్గం లో ప్రయాణించే విధంగా ఈ దేశానికి మంచి గుర్తింపును కీర్తిని వచ్చే విధంగా ప్రతి ఒక్క యువత కష్టపడి తమ నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు ప్రతి యువతి యువకులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని విజయాన్ని చేరుకోవాలన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా యువజన అధికారి కోట నాయక్ మాట్లాడుతూ యువత అన్ని అంశాలలో నిష్ణాతులై దేశ అభివద్ధికి పాటుపడాలని చదువుతోపాటు సాంస్కృతిక ఆటలు పాటలు దేశభక్తి అలవర్చుకోవాలని, యువత దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతులలో ఉందని జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ ఆరోగ్యం సీఓ, జడ్పిటీసీ, సర్పంచ్, కళాశాల అధ్యాపక బందం, నెహ్రూ యువ కేంద్రం కో-ఆర్డినేటర్స్ రాజేందర్‌గౌడ్, అనిల్ కుమార్‌గౌడ్, తిరుమలేష్, అభిలాష్, శివలింగం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లు రవి జన్మదినం వేడుకలు



నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు శ్రీ మల్లు రవి జన్మదినం సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుఛ్ఛం అందజేసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు శ్రీ చింతలపల్లి జగదీశ్వర్ రావు,కొల్లాపూర్ నియోజకవర్గ టిపిసిసి కార్యదర్శి: కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో టీపీసీసీ ఉపాధ్యక్షులు నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలను టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు గారి ఆదేశాల మేరకు కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సదర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వరుడు ,నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాము యాదవ్ గారు కొల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశు రాం,కొల్లాపూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంతారావు, కొల్లాపూర్ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిమింటి వెంకటస్వామి, టౌన్ పుట్టపాగా చిన్న రాము, మల్లేశ్వరం గ్రామ కురుమయ్య, నరసింహ, కుడికిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్ ,బోయలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రిప్పర్ల పట్టివేత

నవతెలంగాణ - కృష్ణ

అనుమతులు ఒక దగ్గర ఉంటే ఇసుక మాత్రం కర్ణాటక రాష్ట్రంలోకి తరలిస్తున్నారు. శుక్రవారం కర్ణాటక రాష్ట్రం వైపు తరలిస్తున్న మూడు ఇసుక ట్రిప్పర్లను పోలీసులు పట్టుకున్నారు. కృష్ణా, మాగనూరు మండలలాకు మన వాహనం మన ఇసుక ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకున్న వారికి వర్కూర్ పెద్ద వాగు నుండి ఇసుకను ఇంటి వద్దకే వచ్చి వేసే వెసులుబాటును జిల్లా కలెక్టర్ బాధ్యతగా నిర్వర్తిస్తున్నారు.

కానీ కొంత మంది అక్రమార్కులు తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల ఉన్న కృష్ణ మండలంలోని చేగుంట, ఆలంపల్లి గ్రామాలకి మన వాహనం మన ఇసుక ద్వారా వేరే వారి పేర్ల మీద అనుమతులు తామే పెట్టించి అధికారుల అండదండలతో పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రానికి రాత్రి పగలు వందల ట్రిప్పులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఇసుక మీద ఎంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అక్రమార్కులు మాత్రం తమదైన ఆలోచనతో అక్రమాలకు పాల్పడి జేబులో నింపుకుంటున్నారు. మన రాష్ట్రంలో ఉన్న వనరులను వేరే రాష్ట్రాలకు తరలిస్తున్న అక్రమాలకులపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై కృష్ణ ఎస్సై విజయ్ భాస్కర్‌ను వివరణ కోరగా మైనింగ్ అధికారుల నుండి ఇంకా సమాచారం రావలసి ఉందని తెలిపారు.

'పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి '

నవతెలంగాణ -వంగూరు

జూలై 17న టిఎస్‌సిపిఎస్‌ఈ యూ వంగూరు మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాలలో జరిగే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర కార్యక్ర మానికి సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ ఎమ్మార్సీ వంగూరు భవనమునందు ఎంఈఓ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎస్ సంఘ అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులందరికీ శాపంగా మారిన నూతన పెన్షన్ విధానము రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలనే ఏకైక నినాదంతో జూలై 17న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మరియు కల్వకుర్తిలో జరిగే ర్యాలీలో పాల్గొని పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చిన్నయ్య , ప్రవీణ్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ఉదయ్,ప్రసాద్, చెన్నకేశవ, శ్రీకాంత్,ప్రకాష్ , సాయి రమేష్ ,బాలరాజు, హరికృష్ణ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు సంబంధించిన సాధన సంకల్ప రథయాత్ర కు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంప్లాయిస్ జిల్లా కోశాధికారి సాయిచందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, నాయకులు గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తేనేటి రవికిరణ్, దర్గయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతులకు సన్మానం

నవతెలంగాణ -ఆత్మకూరు

మదనాపురం సమీపంలో గల కృషి విజ్ఞాన కేంద్రం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అగ్రికల్చర్ అప్లికేషన్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ షేక్ మీరా క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు డైరెక్టర్‌తో ఆదర్శ రైతులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. వ్యవసాయ ఉద్యాన మరియు అనుబంధ పంటల సాగు మరియు మార్కెటింగ్ నూతన యాజమాన్య మెలుకువలు పాటించిన 16 మందిని డాక్టర్ మీరా సన్మానించారు. మామిడి, ఇతర పండ్ల తోటలలో కతరింపుపై శిక్షణ పొందిన యువ రైతులకు సర్టిఫికెట్లు ప్రధాన చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి దాదాపు 80మంది రైతులు సోదరీ సోదరీమణులు వ్యవసాయంలో వస్తున్న మార్పులు చేయవలసిన యాజమాన్యం మెలకువలు అధునాతన సాంకేతికతపై చర్చ గోష్టి నిర్వహించారు. కేవీకే సిబ్బందికి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ దాదాసాహెబ్ కోగరే, రాజేంద్రకుమార్ రెడ్డి, సురేష్‌కుమార్, మస్తానయ్య, అనిత, భవాని, వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి 90మంది రైతు సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

'దళితులందరికి దళితబంధు ఇవ్వాలి '

నవ తెలంగాణ- కొత్తకోట

మండలంలోని దళితులందరికీ వెంటనే దళితబందు రూ.10లక్షలు ఇవ్వాలని, అర్హులైన దళితులందరికీ ఎస్సీ కార్పొరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ అందజేయాలని కౌన్సిలర్ భరత్‌భూషణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొత్తకోటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిజమైన అర్హులకు ఇవ్వకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుదన్నారు. ఈ స్థానిక ఎమ్మెల్యే మనసు మార్చే విధంగా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా ఎస్సీలలో 67ఉప కులాలు ఉన్నప్పటికీ కొందరికి మాత్రమే అర్హులుగా ఈ స్కీములో పరిగణలోనికి తీసుకుంటున్నారు. అలాకాకుండా ఈ పథకం వర్తించేలా చూడాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా మండల శాఖ తరవున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సబిరెడ్డి వెంకట్ రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, మొగులన్న, మన్యం యాదవ్, వనపర్తి శ్రీను, కోటేశ్వర్ రెడ్డి, రామన్నంతపురం కొండన్న, భీమన్న, శివ యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పాములపై అవగాహన సదస్సు

తిమ్మాజీపేట : పాములను చంపడం వల్ల పర్యావరణ అస మతుల్యత ఏర్పడుతుందని బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల వృక్షశాస్త్ర సహాయాచార్యుడు డా. బి. సదాశివయ్య అన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పాములపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమం బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల వృక్షశాస్త్ర సహాయాచార్యుడు డా. బి. సదాశివయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టిలో జీవించివున్న ప్రతి జీవి అన్ని జీవులతో సమానం అని అన్నింటికీ జీవించే హక్కు ఉందని తెలిపారు. పాములలో ఎక్కువ శాతం విషరహిత పాములేనని తక్కువ శాతం విషరహితం, అర్ధ విష సర్పాలే నని ఆయన తెలిపారు. ఈ వర్షాకాలంలో పాములు ఎక్కువగా ఇళ్లలోకి వస్తా యని భయభ్రాంతులకు గురై వాటిని చంపకుండా చూడాలని పిలుపునిచ్చారు. వాటిని చంపడం వల్ల పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతుంది అని తెలిపారు. వివిధ రకాల పాములు వాటి లక్షణాలు, అవి కరిస్తే వచ్చే లక్షణాల గురించి పిల్లలకు వివరించి, నాగుపాము, జెర్రిపోతు, రక్తపింజర, పూడుపాము, నీరుగట్టు పాములను పట్టి చూపించారు. విద్యార్థుల్లో పాములపై ఉన్న అపోహలకు శాస్త్రీయ సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు సదాశివయ్య తో పాటు ఆయన శిష్యుడు రాహుల్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ వెంకన్న అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూములు అక్రమణ కేసులో 9 మందికి రిమాండ్

నవ తెలంగాణ -మహమ్మదాబాద్

ప్రభుత్వ అటవీ భూమి అక్రమన కేసులో 9 మంది రిమాండ్ కు తరలించినట్లు మహమ్మదాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి మగ్దుమ్ హుస్సేన్ తెలిపారు.ఫారెస్ట్ రేంజ్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో గాదిర్యాల్ గ్రామంలోని ప్రభుత్వ అటవీ భూములను కొందరు రైతులు అక్రమంగా చెట్లు కొట్టి భూమి ఆక్రమణకు పాల్పడ్డ 9 మంది పై కేసులు నమోదు చేసి జిల్లా మెజిస్ట్రేట్ ముందు హాజరు తెలిపారు. మెజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పు మేరకు 9 మందిని జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు.

సంకల్ప రథయాత్ర పోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ- తెలకపల్లి

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పాత పెన్షన్ సాధన రథ యాత్ర ప్రారంభ గోడపత్రికను శుక్రవారం మండలంలోవిడుదల చేసినట్లు మండల అధ్యక్షులు అజయ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ రద్దు చేసి మళ్ళీ పాత పెన్షన్ పథకం అమలు చేయాలని కోరుతూ ఈ నెల 16 నుండి ప్రారంభం కానున్న ' పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ నెల 17 వ తేదీ సోమవారం నాగర్ కర్నూలు జిల్లాలోలో యాత్ర జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వారి సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అజయ్ కుమార్ తో పాటు ప్రధాన కార్యదర్శి జైపాల్ కార్యవర్గ సభ్యులు బాలీదన్న, రవి వసంత్, శ్రీనివాసులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దళిత బంధు ఇవ్వాలి

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు దళితబంధు ఇవ్వాలని ఎస్సీ మోర్చా కార్యదర్శి బురెల్లి రాము కోరారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత యువ మోర్చా నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో యువ నాయకులు, ఆనంద్, సూరి, వెంకటరాములు, రవి, పిన్నిచెర్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

' కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం '

వంగూరు : డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు కొణిదల రాము మరియు అసెంబ్లీ అధ్యక్షులు అజయ్ యాదవ్ ఆదేశాల మేరకు. యూత్ డిక్లరేషన్ డోర్ టూ డోర్ కార్యక్రమంలో భాగంగా వంగూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గువ్వ శివశంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో యూత్ డిక్లరేషన్ లోని అంశాల గురించి ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని ,కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న బిఆరెస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నిర్వవేర్చడంలో విఫలమైందని ఛార్జ్ షీట్ ప్రతి ఒక్కరికీ అందజేశారని తెలిపారు. . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో 4000రూపాయల నిరుద్యోగ భృతి,వరంగల్ రైతు డిక్లరేషన్ ఇందిరమ్మ రైతు భరోసా పథకం ద్వారా రైతులతో పాటు, కౌలు రైతులకు 15 వేలా రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు కింద 5లక్షల రూపాయల సహకారం, ఉచిత కరెంటు,ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తామని ప్రతి ఒక్కరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్,రవి, ఎన్ ఎస్ యు ఐ మండలాధ్యక్షుడు రాఘవేందర్, ఉపసర్పంచ్ జనార్దన్, వార్డుసభ్యులు శ్రీశైలం, రఫీ,జంగయ్య, నాయకులు గఫుర్, యువజన నాయకులు శివ,వంశీ,శ్రీకాంత్, శివ,సోషల్ మీడియా ఇంచార్జి నారమోని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సాయి చందు సంస్మరణ సభ బయలుదేరిన దళిత సంఘం నాయకులు

నవతెలంగాణ - తాడూర్

సాయి చందు సం సంస్మరణ సభకు తాడూర్ మండలం నాయకులు జిల్లా కేంద్రలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఏర్పాటు చేసిన సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దళిత నాయకులు బాల వెంకటయ్య మాట్లాడుతూ సాయి చందు ఆటపాటలతో తెలంగాణ వ్యాప్తంగా ధూంధాం కార్యక్రమాలు నడిపి ఎంతో ఉన్నత స్థితికి చేరుకొన్న గొప్ప కళాకారుడన్నారు. ఎదుగుతున్న సమయంలోనే విధి చిన్నతనంలోనే చనిపోవడం బాధాకరమని అన్నారు అతడు ఎక్కడున్నా ఆత్మ శాంతి చేకూరాలని కోరారు ఈ కార్యక్రమంలో బాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ చింతసత్తి ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు పరశురాములు రమేష్ మల్లేష్ ఉన్నారు.

పంట పొలాల పరిశీలన

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని కతేపల్లి, మేడపల్లి గ్రామాలలో వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్ శుక్రవారం ఆయా గ్రామాలలోని పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వాతావరణ పరిస్థితిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. పత్తిలో మొక్కలు ఎర్రగా పడితే మెగ్నీషియం సల్ఫేట్ పిచికారి చేయాలని సూచించారు. అలాగే రైతులు జూన్ జూలై 15 వరకు వరకు వచ్చిన భూమి పాసుబుక్కులు వచ్చినవారు రైతు బీమాతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

అలంపూర్ : అలంపూర్ పోలీస్ స్టేషన్ ను జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ సృజన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బంది విధుల నిర్వహణ, కేసుల రికార్డులు, పార్కింగ్ స్థలము, రిసెప్షన్ నిర్వహణ, కోర్టు విధులు, 100 డయల్ తదితర అంశాలపై చర్చించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్సై మహేందర్, సీసీ లోహిత్ కుమార్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

బాల బ్రహ్మేశ్వర ఆలయాలను దర్శించుకున్న ఎస్పీ

అలంపూర్ : జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శుక్రవారం జిల్లా ఎస్పీ సృజన దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీఆర్ఎస్ పార్టీ హామీలు నెరవేర్చనీ గ్రామాలకు ఎమ్మెల్యేను రానివొద్దు

బిజినేపల్లి : బీఆర్ఎస్ పార్టీ హామీలు నెరవేర్చనీ గ్రామాలకు ఎమ్మెల్యేను రానివొద్దని బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ అన్నారు.మండలం, వట్టెం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ 9ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏం వెలగబెట్టారని స్థానిక ఎమ్మెల్యే గ్రామాల్లో పర్యటిస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన వట్టెం గ్రామ భూ నిర్వాసితులకు ఎప్పుడు న్యాయం చేస్తారని నిలదీశారు. రైతులను భయాందోళనలకు గురి భూములు బలవంతంగా లాకున్ని, పూర్తి నష్ట పరిహారం ఇవ్వకుండా ఉండటం అంటే రైతుల్ని దగా చేయడమే అనీ ఆరోపించారు.నిన్నటికి నిన్న వట్టెం గ్రామ సందర్శన సందర్భంగా గ్రామస్తులను కలవకుండా, కేవలం పార్టీ లీడర్స్ ను వెంటబెట్టుకుని వెళ్లారని ఎద్దేవా చేశారు. మహనీయుల విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. తదనంతరం బిఎస్పీ నాయకులను అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, ఉపాధ్యక్షులు పరుశరామ్, మండల అధ్యక్షులు రాంచందర్, మండల నాయకులు దేవదాస్ ముదిరాజ్, లక్ష్మణ్, రాములు, శ్రీను, వెంకట్ రాములు, మబ్బు రాము, శేఖర్, బాలరాజు, వెంకట్, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, బిఎస్ఎఫ్ కన్వీనర్ వెంకటేష్ లు పాల్గొన్నారు.

విద్యార్థులలో గణిత భయాన్ని పోగొట్టాలి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో గణిత భయాన్ని పోగొట్టాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండలంలోని కేజీబీవీ మోజర్ల గట్లకనాపూర్ అమ్మపల్లి ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థుల గణిత, ఆంగ్ల తరగతుల ప్రమాణాలను పరిశీలించారు, ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో గణితంలో ఎంతమంది 10 జీపీఏ పాయింట్స్ సాధించనున్నారని అని అడిగారు. సీ డీ గ్రేడ్లలో ఉన్న విద్యార్థులకు మంచి మార్కులతో ఫలితాలు సాధించడానికి ఇప్పటి నుండే ఎలాంటి పాఠ్య ప్రణాళికలు చేస్తున్నారు. ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గణితంలో వెనుకబడిన పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యచరణ తరగతులు నిర్వహించాలని, ఏ ఒక్క విద్యార్థి సీడీ గ్రేడ్లలో ఉండటానికి వీలు లేదన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఈ విద్యా సంవత్సరం పరీక్ష ఫలితాలు కనిపించాలని, ఇప్పటి నుండే ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కేజీబీవీలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని కేజీబీవీకి చెందిన ప్రత్యేక అధికారికి ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజన సదుపాయాలన్నీ అందించాలన్నారు. విద్యార్థినిలకు ఏమైనా సమస్యలు ఉన్నాయో ఆయన అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీలో ఉండి చదువుకునే విద్యార్థినిలు తప్పనిసరిగా 100శాతం 10జీపీఏ సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు కూడా 10జీపీఏ వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోజువారి మెనూ ప్రకారం తాజా కూరగాయలను అందించాలని ఆయన సూచించారు.

ఇప్పలపల్లి లో ఎక్సైజ్ అధికారులు దాడులు

- 465 కిలోల నల్ల బెల్లం, 50 కిలోల పట్టిక స్వాధీనం
- ఒకరిపై కేసు నమోదు,

నవ తెలంగాణ- పదర

మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించగా ఎర్టిగా కార్ నెంబర్ టీఎస్19 ఏ ప్2272 లో 465 కిలోల నల్ల బెల్లం, 50 కిలోల పట్టిక లోడు చేసుకొని వస్తుండగా వాటిని స్వాధీనం చేసుకొని మధు, ప్రకాష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని అచ్చంపేట ఎక్సైజ్ ఎస్సై బాలరాజు తెలిపారు, అయితే ప్రకాష్ తప్పించుకున్నాడని ఆయన తెలిపారు, నల్ల బెల్లం, పట్టిక, నవసాగ్రం అమ్మిన, నాటసారు తయారుచేసి అమ్మిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు, ఈ దాడులలో ఆంజనేయులు, బంతిలాల్, స్వాతి, ప్రకాష్, ఉష, జ్యోతి, నవనీత, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న జీపీ సమ్మె

అలంపూర్ : రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో శుక్రవారం అలంపూర్ మండల కేంద్రంలో కొనసాగించబడింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి నరసింహ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్ నెరవేర్చ వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు మహేందర్, లాలన్న, వీరన్న, హుసేన్, చిన్న నరసింహులు, మద్దిలేటి,ఎమెలమ్మా, లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు నిధులు మంజూరు

పెబ్బేరు : మండలంలోని పాతపల్లి, చింతలకుంట ఆంజనేయ స్వామి టెంపుల్, బీటీ రోడ్డుకు 2కోట్ల 10లక్షలు మంజూరు అయినట్లు సర్పంచ్ రవీందర్ నాయుడు తెలిపారు. ఆలయానికి ప్రజల రద్దీ ఎక్కువ కావడానికి గుర్తించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నెరవేర్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి చిత్రపటాలకు శుక్రవారం పాతపల్లి గ్రామ ప్రజల తరఫున పాలాభిషేకం చేసి కతజ్ఞతలు తెలిపారు. 2కోట్ల 10లక్షల నిధుల తో పాతపల్లి నుండి చింతలకుంట ఆంజనేయస్వామి టెంపుల్ మీదుగా నాగసానిపల్లి గ్రామానికి బీటీరోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు సర్పంచ్ రవీందర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు యాదవ్, శ్రీరంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, ఎంపీటీసీ వేణుగోపాల్, నాయకులు పెద్దింటి వెంకటేష్, కురుమూర్తి, మహేశ్వర్ రెడ్డి, వెంకటయ్య, గోవింద్, నాగేష్, కరుణాకర్, శ్రీరాములు, సురేందర్, రాముడు, గోవర్ధన్, హుస్సేన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

తెలకపల్లి : మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన ఎంపిటిసి తండ్రి మొగుతాల పెద్ద జంగయ్య ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి శుక్రవారం పెద్దూరు గ్రామానికి చేరుకుని ఎంపిటిసి లింగమయ్యను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస యాదవ్ టీఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బంగారయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తన్విత ఆయుర్వేద నిలయం

నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తన్విత ఆయుర్వేద నిలయం (అయుర్వేదిక్ ఆసుపత్రి,, లహరి గార్డెన్,పెట్రోల్ బంక్) పక్కన తేదీ ఆదివారం ఉదయం 10 నుండి 4వరకు శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో వారి ఆయుర్వేద నిలయం, వంశపారంపర్య వైద్యులు 01.డాక్టర్ తార సింగ్, హైద రాబాద్ వచ్చిఅన్ని రకాల వ్యాధులకు (బి.పి.,సుగర్,ఆస్తమా, దగ్గు,ఒబెసిటీ,క్యాన్సర్,మహిళలకు ఋతుక్రమ సమస్యలు ఇతర రోగాలకు) ఆరోగ్య పరీక్షలు,నాడి పరీక్షలు చేయుచున్నారు.వారి సేవలను ఉచితంగా పొందవలసిందిగా కోరుతున్నాను. ఆరోగ్య పరీక్షలకు, సలహాలకు ఎలాంటి రుసుం లేదు. ఆరోగ్య సేవలు ఉచితం. అవసరమైన ఆయుర్వేద మందులు అందుబాటులో కలవు. వివరాలకు .బాలాజీ సింగ్ తన్విత ఆయుర్వేదిక్ ఆసుపత్రి ,నాగర్ కర్నూలు సెల్. 9603793114 సంప్రదించగలని కొరారు.

కాంగ్రెస్‌ను ఆదరించాలి

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని తిపుడంపల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి గారి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ను ఆదరించాలని కోరారు .ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు తులసిరాజు ఎంపిటిసి సుచిత్రమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు రహమతుల్లా, ప్రహ్లాద్, తిరుపతయ్య ,ఈశ్వర్, బ్రహ్మం ,కుమ్మరి రాజు, తదితరులు పాల్గొన్నారు.